# HANNA KRUPA®

**Christian Devotional Monthly Magazine**


**సంపుటి : 9** **సంచిక : 9**


**ప్రభువగు యెహోవాయే నాకు బలము**

## విషయసూచిక


| | | |
|---|---|---|
| జీవనమంతయు... | ఛీఫ్ ఎడిటర్ | 3 |
| క్రీస్తుయేసు సేవ- | బిషప్ గొంది థియోదర్ మార్కు,నంద్యాల | |
| 4 | | |
| ప్రజాపతిబలియాగం | రెవ.జె.లాజరస్, జమ్మలమడుగు | 6 |
| దేవుడు చేసిన ఉపకారములు | రత్నకుమారి హానోకు, ఇబ్రహీంపట్నం | 8 |
| ఒకే మార్గం | శ్రీమతి పి.వి. దేవకరుణమ్మ , చీమకుర్తి | 9 |
| అమృతధార | డా॥ కె. దేవిడ్‌లివింగ్‌స్టన్, మార్కాపురం | 10 |
| సాక్ష్యము | ఆచార్య రాయసం రాధాకృష్ణ మూర్తి ,హైదరాబాదు | 12 |
| మార్చి నెల ప్రశ్నలు | శ్రీ పంతగాని గ్రేషియస్, ఏలూరు | 15 |
| విశ్వాసంలో మరో మెట్టు | కొడవటికంటి | 16 |
| విలియం కేరి | కె.జె.డబ్ల్యు.జయకుమార్. నెల్లూరు | 18 |
| సాక్ష్యము | రత్నకుమారి ,కరీంనగర్ | 21 |
| ఆయన చేసిన ఆశ్చర్యకార్యములు | శ్రీమతి సి.హెచ్. కనికరమ్మ, కోలవెన్ను | 22 |
| యేసు కథ | కొడవటికంటి | 24 |
| ఆయన ప్రణాళికలో..... | హన్నాకృప | 25 |
| ప్రయాణంలో ఓ మజిలి | రాజేంద్ర | 26 |
| దేవుడు చేసిన ఆశ్చర్యకార్యములు | కె. హానోకు, ఇబ్రహీంపట్నం కరీంనగర్ | 28 |
| న్యూస్ | హన్నాకృప డెస్క్ | 30 |



**కొడవటికంటి సామ్యేల్ రాజేంద్ర**

చీఫ్ ఎడిటర్, హన్నాకృప

పోస్ట్‌బాక్స్ - 51, డోర్ నెం.54-1-23(ఎ)

కృపాదానంవీధి, క్లాపేట, ఒంగోలు-523 001

9866716506


**సంవత్సర కానుక : రూ. 200/-**

**ప్రియపాఠకులారా మీరు పంపే కానుక 500/- మించినప్పడే ఆన్‌లైన్‌లో వేయండి.**


Editor :

**Rev. Nathaniel R. Kodavatikanti,**
B.Th.,M.A.,M.Phil

Cell : 9908822365

Hon. Editor :

**Rev. K. Vijaya Chandra**

Pastor, Hannahkrupa Memorial Church

Bangalore

Hon. Advisor :

**Yadavalli Prasada Rao**

Pay & Accounts Officer, Warangal

Patrons :

**Dr. Y.S. Purushotham Reddy**

Superintendent, Sri Rajareddy Hospital

Pulivendula

**Bishop.Rev. Dr. M.S. Santhavardhan**

Director, Good News Messengers, Guntur

**Dr. Pikkili Hussenaiah**

Sri Parvathi Nursing Home, Besthavaripeta


**ఆన్‌లైన్ అకౌంట్ నెం. : 10957294362**
**బ్రాంచి నెం. : 0890 స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
**అకౌంట్ హోల్డర్ : కె. సామ్యేల్ రాజేంద్ర, కృపాదానంవీధి,**
**క్లాపేట, ఒంగోలు సెల్ : 9866716506**

సంపాదకీయం

# జీవనమంతయు...

సర్వ సృష్టిని తన మాటతో చేసిన దేవుడు మానవుని– ఆ సృష్టికి రాజుగా, దానిని అందున్న సమస్త జీవరాసిని ఏలుటకు – తన స్వహస్తములతో నిర్మించాడు. మానవ శరీర నిర్మాణమును గురించి లోతుగా ఆలోచిస్తే – అంత కంటే ఆశ్చర్యకరమైనది ఏది కనబడదు. మన శరీర నిర్మాణాన్ని గురించి మనం ఎంత ధ్యానము చేస్తే – దేవుని యొక్క బుద్ధి బహుళ్యములు కొంత వరకు మనకు అర్థం అవుతాయి.

దేవుడు మానవుని ఈ లోకములో – సృష్టించి – సంతోషాలతో, సంపూర్ణ ఆరోగ్యవంతమైన శరీరము కలిగి జీవించటానికి చేశాడు. కాని మానవుడు దుఃఖాలతో, లేమిలో జీవించటానికి చేయబడలేదు. చనిపోయిన తర్వాత పరలోక రాజ్యములో చేరటానికి మాత్రమే మనం సృజింపబడలేదు. ఈ లోకములోనే పరలోకము మన మధ్యలో ఉన్నదని యేసుప్రభువు చెప్పాడు.

మనుషులు – సుఖానికి, సంతోషమునకు డబ్బు మాత్రమే మూలము అని నమ్ముతారు. దేవుడు ఈ లోకములోనే మనకు ఇచ్చే చెప్పనశక్యమును, మహిమా నందకరమైన జీవితాన్ని చూడలేరా!

బైబిల్‌లోని దేవుని వాగ్దానాలన్ని ఈ లోకంలో జీవించియున్నప్పుడే మనం అనుభవించడం దేవుని చిత్తము. మోషే ఇశ్రాయేలీయులతో – మీరు మీ దేవుడైన యెహోవా బిడ్డలు గనుక – అంటున్నాడు. ఏ తండ్రి తన బిడ్డలు దుఃఖములోను, లేమిలోను, అప్పులలోను ఉండటానికి అను మతించడు. మరల (ద్వితియో 15:6.) ఏలయనగా నీ దేవుడైన యెహోవా నీతో చెప్పియున్నట్లు నిన్ను ఆశీర్వదించును గనుక నీవు అనేక జనములకు అప్పిచ్చెదవు గాని, అప్పు చేయవు. అనేక జనములను ఏలుదువు గాని, వారు నిన్ను ఏలరు అన్నాడు.

బైబిల్‌లో ఏ వచనమైనను మాటవరసకు చెప్పబడలేదు. అయితే దేవుడు సర్వసృష్టిని చట్ట ప్రకారం చేసాడు, నడిపిస్తున్నాడు. ప్రతి దీవెన మనం పొందవలె నంటే మన జ్ఞానముతోను, మన యుక్తితోను పొందలేము.

ఈ లోకములో మన జీవనమంతయు --- డబ్బుతో ముడిపడి ఉన్నదనుకొని, అదే తమ జీవన మంతయు --- అనుకొని దాని వెంబడి మనో వాక్కయ ఖర్మ ప్రయత్నిస్తున్నారు. యేసుప్రభువైతే – కాబట్టి మీరు **ఆయన రాజ్యమును, నీతిని మొదట వెదకుడి** అప్పుడు (మనం డబ్బుతో కొనేవి, కొనలేనివి అన్నియు) మీకు అనుగ్రహింపబడును.

బీద విధవరాలు అందరికంటే ఎక్కువ వేసెనని మీతో చెప్పుచున్నాను. వారందరు తమకు కలిగిన సమృద్ధిలో నుండి కానుకలు వేసిరి కాని ఈమె తన లేమిలో తనకు కలిగిన జీవనమంతయు --- వేసెనని వారితో చెప్పెను.

యేసుప్రభువు ఆమె హృదయానికి, ఆమె కానుకకు సర్టిఫికేట్ ఇచ్చిన తర్వాత, ఆమె ఆశీర్వదించబడిన జీవితము ఎలా ముగిసిందో మనకు వ్రాయబడలేదు.

ధనము విషయమే కాదు – మనిషి శరీర జీవితమునకు ముఖ్యమైన ఆహారము విషయములో కూడ (ద్వితీ 8 :3) **ఆహారము వలననే గాక యెహోవా సెలవిచ్చిన ప్రతిమాట వలన నరులు బ్రతుకుదురని** నీకు తెలియ జేయుటకు ఆయన నిన్ను అణచి నీకు ఆకలికలుగజేసి నీవేగాని, నీ పితరులే కాని ఎన్నడెరుగని “మన్నా”తో నిన్ను పోషించును.

శరీర ఆరోగ్య విషయమైతే అని మీ దేవుడైన యెహోవా వాక్కును శ్రద్ధగా విని ఆయన దృష్టికి న్యాయమైనది చేసి, ఆయన ఆజ్ఞలకు విధేయులై ఆయన కట్టడలన్నిటిని అనుసరించి నడచినయెడల, నేను ఐగుప్తీయులకు కలుగజేసిన రోగములలో ఏదియు మీకు రానియ్యను; **నిన్ను స్వస్థపరచు యెహోవాను నేనే** అనెను.

బైబిలులోని ఏ అక్షరానికి మానవ మనస్సు కామెంటరీ పనికిరాదు. అది (బైబిలు) అంతే అక్షర సత్యము.

కాబట్టి మన జీవన మంతయు --- ఆయన వలననే జీవిస్తుంది.

**(సశేషం)**

# క్రీస్తు యేసు సేవలో నా అనుభవాలు



బిషప్. గొంది థియోడర్ మార్కు, నంద్యాల

**16. అయ్యా, చూడండి మీ కాంపోండు పిల్లలు రాత్రుల యందు నర్సుల ఇండ్ల మీద రాళ్ళు వేస్తున్నారు.**

డాక్టర్ కృపా అబ్రాహాము అమ్మగారు చాలా ఏండ్లుగ ఖమ్మంలో సెంట్ మేరి. హాస్పెటల్‌కు మెడికల్ సూపరింటెండెంటుగా యున్నారు. ఆమె మెడికల్ కోర్సు అయిన వెంటనే ఖమ్మం వచ్చి ఒక చిన్న ఆస్పత్రిగానున్న సెంట్ మేరి. హాస్పెటల్‌ను ఎంతో కృషి చేసి దానిని వృద్ధిచేసి ఒక పెద్ద వైద్యశాలగా మార్చింది. అన్ని వసతులు కల్పించి కావలసిన కట్టడములు డాక్టర్‌లకు, నర్సులకు, రోగులకు రోగనిర్ణయ వసతులు కల్పించి ఆ జిల్లాలో ఒక ప్రసిద్ధి చెందిన వైద్యశాలగా చేసినారు. వారు అవివాహితులుగా యుండి గణనీయమైన సేవ చేసిరి. ఎంతో దయ, కనికరము వాత్సల్యత, మృదుత్వము కలిగినవారు. నేను ఖమ్మంలో సెంట్ మేరి చర్చి గురువుగా యుంటిని. ఒకసారి డాక్టరమ్మ గారు నన్ను పిలిచి అయ్యా! మీ కాంపోండు పిల్లలు రాత్రులందు నర్సుల ఇండ్లమీద రాళ్ళు వేస్తున్నారు. దయచేసి కొంచెము చూడండి అని చెప్పినప్పుడు నేను చాలా బాధపడినాను. సరే అమ్మా చూస్తాను లెండి అన్నాను.

హాస్పెటల్ నైట్ వాచ్‌మెన్ వృద్ధుడు. కాని పెద్ద టార్చి పట్టుకొని నమ్మకంగా రాత్రి అంతా గస్తీచేస్తూనే ఉంటాడు. ఆయన వచ్చేలోపల రాళ్ళు వేసేవారు పరుగెత్తి వెళ్తారు. నేను ఆ వాచ్‌మ్యాన్ ను పిలిచి "పెద్దయ్యా! నీ చేతిలో టార్చ్ ఉంటుందిగా" లైటువేసి ఒకని ముఖమును గుర్తించండి అన్నాను. రెండు మూడు దినాల తరువాత అయ్యా! పలాన యాకోబు పెద్దకుమారుడు రాత్రి రాళ్ళు వేశాడు అన్నాడు. యాకోబు సంఘపెద్ద. నేను ఆయనను పిలిపించి మీ పెద్దబ్బాయి యాకోబు రాత్రి నర్సుల ఇండ్లమీద రాళ్ళు వేసినట్లు వాచ్‌మెన్ చెప్పినాడు. సంఘపెద్దలు ఈ విషయం విచారిస్తారా పోలీసుకు తెలుపమంటావా అన్నాను. అయ్యా! వాడొకడే పోయియుండడు వారిది ఒక ముఠా ఉన్నది అని అన్నాడు. ఆ అబ్బాయిని పిలిపించి ఆ ముఠా పేర్లన్నియు తెలిసికొంటిమి. సంఘపెద్దలు, జాక్సన్ దొరగారు ఈ విషయం విచారించగా రాళ్ళు వేసేవారి పేర్లన్నియు తెలిసికొంటిమి. ఇక ఏ శిక్ష విధించాలి? కొందరు పెద్దలు వారికి పదిరూపాయలు జరిమాన వేస్తాము అన్నారు. నేను ఒప్పుకోలేదు. జరిమాన వేస్తే తల్లిదండ్రులు ఇస్తారు. వారికేమి చురుకుతగలదు అన్నాను. మరి ఏమి చేస్తామన్నారు – అప్పుడు నేను లేచి ఒక్కొక్కరికి 12 దెబ్బలు చేతుల మీద కొట్టవలెను అన్నాను. అందరు మౌనులైరి, అందులో ఒకరు "వారు పిల్లలు కాదు పడుచువారు వారిని మనలో ఎవరు కొట్టగలరు వారు ఊరుకొంటారా" అన్నారు. తిరిగి మౌనం, ఆ నేరస్థులలో ఒకని అన్న సంఘపెద్ద బలశాలి, మీరు బెత్తములు తెప్పించండి నేను కొడతాను అన్నాడు.

ఒక దినం ఏర్పాటు చేసి బెత్తములు తెప్పించి సంఘమంతటిని పిలిపించినాము. అది సాయంకాలము చిన్నపెద్ద అంతా వచ్చారు. జాక్సన్ దొరగారు వచ్చారు. నేరస్థులందరు వచ్చారు. దెబ్బలు కొట్టే సంఘపెద్ద చొక్కా మోచేతి వరకు మడుచుకొని సెలవిస్తే కొట్టేటందుకు సిద్ధంగా ఉన్నాడు. పొడగాటి ఈత బెత్తములు బల్లమీద ఉంచినారు. అంతా ఏదో వింతగా చూస్తు చాలా మౌనంగా ఉన్నారు. నేను నిజమే చెప్పుచున్నాను – ఆ క్షణమందే ఒక తలంపు వచ్చింది. సభావారినందరితో ఇట్లంటిని, ఆయ్యలారా! అమ్మలారా! ఇక్కడ నిలుచుండి శిక్షపొందనైయున్న వీరు – ఎవరు? వీరు నా పిల్లలు, నా పిల్లలను నేను చక్కబెట్టుకోలేక పోయాను. అందువల్లన నేను కూడ శిక్షకు పాత్రుడను కాబట్టి అయ్యా! ముందు నన్ను శిక్షించి తరువాత వీరిని శిక్షించుమని రెండు బెత్తములు ఆ సంఘ పెద్దచేతిలో ఉంచి చేతులు చాపినాను. ఇంతలో జాక్సన్ దొరగారు వీరు నా పిల్లలు నన్ను ముందు శిక్షించి తరువాత అయ్యగారిని శిక్షించండి అని ఆయన చేతులు చాపి నిలుచుండిరి. సంఘమంతా దిగ్భ్రమ చెందింది. నేను ఆవేశపూరితుడనై

నన్ను శిక్షించండి, మిమ్మును విడువనని గట్టిగాకేకలు వేస్తూ అనుకొనిన రీతిగా ఏడుస్తుంటిని. అప్పుడు నేరస్తులు నన్ను పట్టుకొని అయ్యా! తప్పు చేసింది మేము మీరు ఎందుకు శిక్షపొందాలి. "అన్నా మమ్మును కొట్టండని వారు ముందుకు వచ్చి బెత్తములిచ్చి చేతులు చాపిరి" అప్పుడు సంఘపెద్ద 12 దెబ్బలు బదులు 6 దెబ్బలు కొట్టినాడు. కాని ఆ నేరస్తులతో ఒకడు త్రాగి వచ్చి ఇంటికి వెళ్ళి ఒక పెద్ద కఱ్ఱ చేతపట్టుకొని నన్ను కొట్టేది ఎవడురా మీ చేతనైతే రారా! అని గట్టిగా కేకలు వేస్తూ వచ్చాడు. అప్పుడు సంఘపెద్దలు కాదు గాని అక్కడున్న సంఘమంతయు వాని మీద పడి వాని కఱ్ఱతోనే వాని బాదిరి. అప్పుడు వాడు చేతులెత్తి దండం పెట్టి అన్నా నన్ను కొట్టవద్దు నేను కూడా దెబ్బలు తింటానని దెబ్బలు తిన్నాడు. ఇది ఖమ్మం కాంపోండులో బహిరంగంగా జరిగిన విషయము. అప్పటి నుండి నర్సుల ఇండ్ల మీద ఎవరూ రాళ్ళు రువ్వలేదు.

మరుసటి దినం సాయంకాలమున దెబ్బలు తిన్నవారిని సంఘ పెద్దలను నా ఇంటికి పిలిపించుకొని టీ పార్టి ఇచ్చి ప్రార్ధన చేసి చేతులు కలిపి పంపినాను. ఇది దేవుని సహాయము వల్లనే ఈ కార్యము జరిగింది. దేవా! నీకే స్తోత్రం మహిమ ప్రభావం యుగయుగములకు కలుగును గాక ఆమేన్!.

## 17. అయ్యా! మమ్ము కోర్టుపాలు చేస్తారా?

ఆ దినం రాత్రి సుమారు 8 గంటలై యుండవచ్చు నేను అప్పుడే క్యాంపు నుండి అలసివచ్చినాను. ఆ దినాల్లో గ్రామములన్నియు కాలినడకనే వెళ్ళేవారం. అంతలో ముగ్గురు విద్యావంతులు ఉద్యోగస్తులు ఆస్తిపాస్తులు గలవారు వచ్చి అయ్యగారండి మన సంఘం చచ్చిపోయిందా? చిన్నా పెద్దా లేరా? సంఘ పెద్దలున్నారు గదా! ఏమైనా సంఘంలో తగాదా ఉంటే మీరు సంఘ పెద్దలు తీర్మాణము చేయకూడదా కోర్టుకు వెళ్తారా ఏమండి ఈ అన్యాయమంటూ నాకు తెలిపిరి. జరిగిన సంగతి ఏమంటే ఈ ముగ్గురు వ్యక్తులు బాగా త్రాగి ఇంకొకరి ఇంటి మీదికి వెళ్ళి అనరాని మాటలు అని తిట్టి వచ్చినారు. అప్పుడు నేను సంఘంలో లేను. వారు వీరిమీద కోర్టులో కేసు వేసినారు. కేసు పెట్టినవారు మర్యాదస్తులు, గౌరవంగా బ్రతికేవారు. వీరు ఏమంటారు అయ్యా వీరు రౌడీలు- సంఘ పెద్దలు గాని, మీరు గాని వారికి బుద్ధి చెప్పరు. మేము బుద్ది చెప్పి వారి రౌడీతనం దుండగపు పనులు ఆపివేస్తాము, మీరు ఊరికె చూస్తూవుండండి. పలాని పలాని దుండగాలు చేసినప్పుడు, ఎవరేం చేసినారు, ఊరకె యుంటిరి అని వీరు అన్నారు. అయితే దుండగులు అయ్యా, సంఘమున్నది సంఘ పెద్దలున్నారు వారు పంచాయితి చేసి ఏ అపరాధములు చేసినా దానికి మేము ఒప్పుకొంటాము అన్నారు. ఏలాగో ఇరుపక్షములకు నిస్పక్షపాతముగా నుండిన వ్యక్తులను వారే కోరుకొన్నారు. వీరు చేసిన తీర్మానమునకు లోబడుదుమని ఒప్పుకొన్నారు. రెండు, మూడు గంటలవరకు తర్జన బర్జన చేసి ఒక తీర్మానము పంచాయితివారు చేసిరి. అది ఏమంటే ఇంటి మీదకి వెళ్ళి దుర్భాషలాడినందుకు గాను వారికి రూ. 30/- జరిమాన. కోర్టుకు వెళ్ళిన వారికి 60/- రూపాయలు ఖర్చుకు గాను ఈ రూ. 30/- రూపాయలు ఇయ్యబడును. ఈ రూ. 30/- లు ముట్టిన వెంటనే కేసు కోర్టునుండి ఉపసంహరించుకోవలసింది అని తీర్మానాలు చేసిరి. ఐతే మొదటి పార్టీవారు ఏమంటారు - ఈ రూ. 30/- రూపాయలు వారికి ఇయ్యము, సంఘముకు ఇస్తాము. ఇంకా నూరు రూపాయలు జరిమాన సంఘానికి ఇస్తాము. వారికి చిల్లిగవ్వకూడ ఇయ్యమని ఎదురు తిరిగినారు. ఇంతలో కోర్టువారు వీరికి కోర్టుకు ఫలాని తేదిన హాజరు కావాలని తాకీదులు పంపిరి. అప్పుడు బిషప్ తండ్రిగారికి ఆ ఏరియా చైర్మన్ రెవ. జాక్సన్ దొరగారికి, నా మీద సంఘ పెద్దల మీద - మేమే వారిని కోర్టుపాలు చేసినామని అర్జీలు పెట్టినారు. దొరగారు కోపముతో మా ఇంటికి వచ్చి ఎందుకు మన సంఘస్తుల మీద కోర్టులో కేసు వేసినావని అడిగితే జరిగిన విషయాలు అన్ని తెలిపినాను. అప్పుడు వారు మేము న్యాయంగా ప్రవర్తించినామని చెప్పిపోయినారు. రెండవసారి ప్రయత్నములో పెద్దలందరుచేరి సమాధాన పర్చవలయునని ఒక రాత్రియంతా మేల్కొని ఎంత ప్రయత్నం చేసినా మొదటి తీర్మాణమే న్యాయమన్నారు.

**(సశేషం)**

సీరియల్

# ప్రజాపతి బలియాగం

8

రెవ. జె. లాజరస్, జమ్మలమడుగు

### కుష్టురోగము నుండి స్వస్థత పొందుట:-

ఇది మహా భయంకరమైన రోగము. చర్మ మంతయు తినివేయబడి కండరములు రక్తముతో నిగనిగ లాడుచుండును. ఇది కాళ్ళు, చేతులు, ముక్కు మొదలగు అవయవములను తినేస్తుంది. కొరుకుడు వ్యాధి, ఈ వ్యాధి గల వారిని గ్రామమునకు చాలా దూరమున ఉంచి గ్రామములోనికి రానివ్వరు. వీరి బంధువులు వారికి ఆహార వస్తువులు వారికి దూరమున పెట్టి వస్తుంటారు. వారు వాటిని తీసుకొనిపోయి వాడుకుంటారు. ఇదిగో కుష్టురోగి వచ్చి ప్రభువునకు మ్రొక్కి ప్రభువా నీకిష్టమైతే నన్ను శుద్ధునిగా చేయగలవనెను. అందుకాయన చెయ్యి చాపి వాని ముట్టి నాకిష్టమే నీవు శుద్ధుడవుకమ్మని చెప్పగా తక్షణమే వారి కుష్టురోగము శుద్ధి ఆయెను. నీవు వెళ్ళి వారికి సాక్షార్థమై నీదేహమును యాజకునికి కనుపర్చుకొని మోషే నియమించిన కానుకను సమర్పించుమని వానితో చెప్పెను. వాడు వెళ్ళి ఆ విధంగా చేసి యాజకునికి తన దేహమును కనుపర్చుకొని ప్రభువుకు సాక్షిగా జీవించెను. యేసుప్రభువు ముట్టుటతో భయంకర వ్యాధి స్వస్థ పరచబడినది. **మత్తయి 8:1-4.** మానవుని హృదయము అన్నిటికంటే మోసకరమైనది అది ఘోరమైన వ్యాధి గలది. దాని గ్రహింపగలవాడెవ్వడు? ఒకని ప్రవర్తనను బట్టి వాని క్రియల ఫలము చొప్పున ప్రతికారము చేయుటకు యెహోవా (దేవుడు) అను నేను హృదయమును పరిశోధించువాడను. అన్నిరోగముల కంటే ఈ పాపరోగము మనుష్యుని నరకములో వేస్తుంది. పాపములను బట్టియే మనుష్యులకు పలు వ్యాధులు సంభవించుచున్నవి; **యిర్మీయా 17:9 -10;** పాపరోగమునకు ఔషదము యేసుప్రభువే.

### పక్షవాయువు గల వాని స్వస్థపరచుట:-

నరములకు సంభందించినది. బి.పి. ఎక్కువైనా, తక్కువైనా ఇది వస్తుంది. మనస్సుకు నెమ్మదిలేని ఎక్కువ చింత చేయుటవలన కూడా రావచ్చు. రక్తములో ఎక్కువ క్రొవ్వు పదార్థముండుట వలన కూడా రావచ్చును. ఏ అవయవములో రక్తప్రసరన సరిగా జరుగదో ఆ అవయవములు పడిపోతవి, పని చేయవు. ప్రభువు ఒక ఇంటిలో బోధించుచున్నప్పుడు ప్రజలు కిక్కిరిసి యుండుట వలన బయట కూడా స్థలము లేదు. నలుగురు పక్షవాయువు గల వానిని మోసికొని వచ్చి ఇంటిపై కప్పువిప్పి వానిని ప్రభువు ముందు పరుపులోనే దించినారు. ప్రభువు వారి విశ్వాసమును చూచి పక్షవాత రోగితో "కుమారుడా" నీ పాపములు క్షమింపబడ్డాయి అన్నాడు. అక్కడున్న శాస్త్రులు, పరిసయ్యులు పాపములు క్షమింపగలవాడు దేవుడొకడే గదా అనుకొన్నారు. **యేసు అది ఎరిగి ఎందుకు మీరిలా ఆలోచించుచున్నారు.** ఏది సులభము? పక్షవాత రోగితో నీ పాపములు క్షమింపబడ్డాయి. అని అనటం సులభమా? లేక నీ పరుపెత్తుకొని నడచివెళ్ళు అని అనటం సులభమా? భూలోకములో పాపములు క్షమించే అధికారం మనుష్య కుమారునికి ఉందని మీరు తెలుసుకోవాలి, అని అంటూ పక్షవాత రోగితో "నేను" చెప్పుచున్నాను. లేచి నీ పరుపెత్తుకొని నీ ఇంటికి వెళ్ళు అన్నాడు. వెంటనే ఆ పక్షవాత రోగి లేచి తన పరుపెత్తుకొని అందరూ చూస్తుండగా వెళ్ళిపోయాడు. అక్కడున్న వాళ్ళంతా ఆశ్చర్యపడ్డారు. మేము ఇలాంటిది ఎన్నడూ చూడలేదు అని దేవునికి మహిమ పరచారు. అన్నిటి మీద ప్రభువునకు అధికారమున్నది. ఇంకను చాంద్రరోగములు, జలోదరరోగములు, (గజ్జి, తామర, గడ్డలు) సకల విధమైన రోగములు గల వారిని స్వస్థపరచి వారిని సంతోష, సమాధాన భరితులను చేసెను. ప్రభువు మాట విని ఆ ప్రకారము చేసిన ఎడల మనుష్యులకు కలుగు రోగములకు స్వస్థత కలుగును. సమస్తమును మాటతోనే దేవుడు సృష్టించినాడు. **మార్కు 2:2-12;**

### 38 సంవత్సరముల నుండి వ్యాధిగల వాని స్వస్థత :-

యెరూషలేము పట్టణమందు బెతెస్థ అను కోనేరు కలదు. దాని చుట్టు 5 మంటపములు కలవు, అనేకమైన రోగములు కలవారు అచ్చటనుండిరి. ఆయా సమయములలో దేవదూత ఆ కోనేటిలో దిగి నీళ్ళు కదిలించుట కలదు. నీళ్ళు కదిలించిన సమయములో అందులో మొదట

దిగిన వ్యక్తి ఎటువంటి వ్యాధిగలవాడైనను ఆ వ్యాధి బాగుపడును. అచ్చట **38 సంవత్సరముల నుండి** వ్యాధిగల వాడొకడుండెను. వాడు లేవలేని పరిస్థితి కలవాడు. వానికి దేవదూత నీళ్ళు కదిలించిన సమయములో సహాయము చేయువారు లేకుండుట వలన అతడక్కడనే పడి వ్యాధి బాగుచేసుకొన ఆశగలవాడై యుండెను. వాడు పడి యుండుట యేసు చూచి వాడు అప్పటికి బహుకాలము నుండి ఆ స్థితిలో ఉన్నాడని యేసు ఎరిగి స్వస్థపడగోరు చున్నావా అని వానిని అడుగగా – ఆ రోగి అయ్యా! నీళ్ళు కదిలింపబడినప్పుడు నన్ను కోనేటిలోకి దించుటకు నాకు ఎవ్వడు లేడు కనుక నేను వచ్చునంతలో మరియొకడు నాకంటే ముందుగా దిగునని ఆయనతో చెప్పెను. యేసు నీవు లేచి నీ పరుపెత్తుకొని నడువుమని వానితో చెప్పగా వెంటనే వాడు స్వస్థత పొంది తన పరుపెత్తుకొని నడిచెను. ఈ రోజులలో కూడ స్వంతవారున్నను వ్యాధులతో బాధపడు వారికి సహాయము చేయు మనస్సులేదు. అందువల్ల అనేకులు చాలాకాలము వరకు వ్యాధులతో బాధపడవలసి యున్నది. కొంత మంది స్వస్థతపడుటకు ఇష్టపడరు. వారు అనేక వ్యాధులను బాగు చేసిన యేసు జీవించేయున్నాడు, ఆయనను నమ్మిన భక్తులు యేసు నామములో ప్రార్థించుట ద్వారా అనేకులు తమ వ్యాధుల నుండి విడుదల పొందు తున్నారు. రోగముతోనున్నవారు యేసు ప్రభువును ఆరాధించు స్థలమునకు వెళ్ళి ఆయన నామములో ప్రార్థన చేయించుకొంటే (నమ్మకముతో) తప్పక స్వస్థత కలుగుతుంది వ్యాధి కలిగిన వారు ఆయనను హృదయపూర్వకముగా అడిగిన తప్పక స్వస్థతయిస్తాడు. **యోహాను 5:1.** భూమియు, ఆకాశమును గతించును కాని ఆయన మాటలు గతింపవు.

### దురాత్మల మీద అధికారము :-

ఒక విశ్రాంతిదినమున సమాజమందిరములో యేసు అధికారముతో బోధించుచున్నాడు. ప్రజలు ఆయన బోధను విని ఆశ్చర్యపడ్డారు. ఆ సమయములో దయ్యము పట్టినవాడు సమాజమందిరమునకు వచ్చియున్నాడు. "నజరేయుడైన యేసు" మాతో నీకేమి పని? మమ్ములను నాశనము చేయడానికి వచ్చావా? నీ వెవరో నాకు తెలుసు నీవు "దేవుని పరిశుద్ధుడవు" అన్నాడు. యేసు ఊరుకో వాని నుండి బయటికిరా అని గద్దించాడు. ఆ దయ్యము వాని వణికించి పెద్దకేక పెడుతూ వానిని విడిచి వెళ్ళిపోయినది. ప్రజలందరూ ఆశ్చర్యపడి ఇదేమిటి? క్రొత్త బోధగా నుందె, అధికారముతో బోధించుచున్నాడే. దయ్యములు ఆయన ఆజ్ఞ ప్రకారము వెళ్ళిపోవుచున్నవే అని మాట్లాడుకున్నారు. మనుష్యులను పీడించుచున్న దుష్టశక్తులను పారద్రోలి మనుష్యులకు నెమ్మది, సంతోషము, సమాధానము ఇయ్యగల దేవుడు యేసుప్రభువు. దయ్యములు యేసును దేవుని పరిశుద్ధుడని ఒప్పుకొనుచున్నవి. కాని దేవుడు సృష్టించిన మనుష్యులు ఆయనను ఒప్పుకొనుట లేదు. అందువల్లనే అనేకులు, శరీర, మానసిక వ్యాధులతో బాధపడుచున్నారు. శరీరము, జీవము, ఆత్మ ఆయన నుండి కలిగినవె.

### మూగ దయ్యము పట్టినవాడు :-

అప్పుడాయన మీరు దేని గూర్చి వారితో తర్కించు చున్నారని వారినడుగగా ఆ జనసమూహములో ఒకడు బోధకుడా మూగ దయ్యము పట్టిన కుమారుని నీ యొద్దకు తీసుకొనివచ్చితిని. అది ఎక్కడ వానిని పట్టునో అక్కడ పడద్రోయును. అప్పుడు వాడు నురుగు కార్చుకొని పండ్లు కొరుకుకొని మూర్ఛిల్లును. దానిని వెళ్ళగొట్టుడని నీ శిష్యులను అడిగితిని గాని వారిచేత కాలేదని ఆయనతో చెప్పెను. అందుకాయన విశ్వాసము లేని తరమువారలారా నేను ఎంతకాలము మీతో నుందును, ఎంత వరకు మిమ్మును సహింతును. వానిని నాయొద్దకు తీసుకొనిరండని చెప్పగా వారు వానిని ఆయన యొద్దకు తీసుకొని వచ్చిరి. "దయ్యము ఆయనను చూడగానే" వాని విలవిలలాడించెను గనుక వాడు నేలను బడి నురుగు కార్చుకొనుచు పొర్లాడుచుండెను. యేసు ఇది వానికి సంభవించి ఎంతకాలమైనదని వాని తండ్రిని అడుగగా బాల్యము నుండియే వాని నాశనము చేయవలెనని తరచుగా అగ్నిలోను, నీళ్ళలోను పడద్రోయును – ఏమైనా నీ వలననైతే మామీద కనికరపడి మాకు సహాయము చేయమనెను. అందుకు **యేసు (నమ్ముట) నీ వలననైతే నమ్మువానికి సమస్తమును సాధ్యమేనని** వానితో చెప్పెను. వెంటనే ఆ చిన్నవాని తండ్రి నమ్ముచున్నాను. నాకు అపనమ్మకముండకుండ సహాయము చేయమని బిగ్గరగా చెప్పెను.

**(సశేషం)**

# దేవుడు చేసిన ఉపకారములు

దేవుని నామానికి స్తోత్రములు! ఎవరును మిమ్మును మోసపరచకుండ చూచుకొనుడి అని యేసుప్రభువు తన శిష్యులకు తెలియజేశాడు. అదే విధముగా నా జీవితములో 1992లో యెహోను సువార్త చదువుచున్నాను. అప్పుడు నాకు యేసుప్రభువు, నా తండ్రి చిత్త ప్రకారము నేను చేస్తున్నాను. నా అంతట నేను ఏమి చేయడంలేదు. అనే విషయాలు సువార్తలో కనబడుచున్నవి. నాకు ఒక అనుమానం వచ్చింది. అది ఏమిటనగా అసలు యెహోవానే దేవుడు యేసుప్రభువు కేవలం ఒక సేవకుడు అని అనిపిస్తుంది. అసలు ఎవరు దేవుడు? తండ్రినా, లేక కుమారుడా! పరిశుద్ధాత్ముడా ఇది అంత గందరగోళంగా ఉంది. అదే రోజు మా ఇంటికి ఒక భార్యభర్తలు ఇద్దరు దేవుని సేవకులు వచ్చారు. నాకు వచ్చిన అనుమానాన్ని బలపరుస్తు యెహోవాయే దేవుడు అని బలపరిచారు. వాళ్ళు వెళ్ళి పోయిన తరువాత నాలో ఏదో ఒక శక్తి నాలో నుండి వెళ్ళిపోయినట్లు నేను బలహీన పడినట్లు నాకు ఎటు తోచడం లేదు.

ఆ రాత్రి నాకు ఒక కల వచ్చింది. "నేను ఒక రోడ్డు మీద పోతున్నాను యేసుప్రభువు ఫోటో రోడ్డు మీద పడి ఉంది. నేను ఆ ఫోటో దాటి వెళ్ళి ఒక విగ్రాహాల గుడిలోకి వెళ్ళాను, ఒక గోపురంలోకి వెళ్ళాను అంతా చీకటి మళ్ళి బయటకు రావాలంటే దారి లేదు, అంతా తిరుగుతున్నాను చాలా భయమేసింది. ఒక వెలుగు కనిపించింది ఆ వెలుగు వెంట నడిచాను మళ్ళి రోడ్డు మీదకి వచ్చాను" మరుసటి రోజు అంతా నీరసం బైబిల్ చదవబుద్ధి కావడంలేదు. ఇంక నాలో దుఃఖం ఆగడం లేదు. యేసయ్య అనుకుంటు తనివితీర ఎడ్చాను ప్రభువా! యేసయ్య నువ్వు నాకు తెలుసు. యెహోవా నాకు తెలియదు, తండ్రి తెలియదు, పరిశుద్ధాత్ముడు తెలియదు! నా కోసం సిలువలో మరణించింది. నువ్వు నా కోసం ఈ భూమి మీదకు వచ్చింది నీవు, నువ్వేకావాలి. నాకు ఒక వేళె నిన్ను నమ్ముకున్న నరకం ఉంటే కూడ నువ్వె కావాలి నాకు అని బాగ ఎడ్చాను నీ తోడు నీ సహవాసమే నాకు ఆదరణ నిచ్చింది. ప్రభువా అని చాలా సేపు కన్నీరు కారుస్తు ప్రార్థించాను. ప్రభువు ఒక్క నిమిషంలోనే నాకు తండ్రి, కుమార, పరిశుద్ధాత్ముడిని గూర్చి ఉదాహరణ ఇచ్చాడు:- ఒక బల్బు వెలుగుతున్నది దాని ద్వారా నాతో మాట్లాడినాడు. అమ్మ ఈ బల్బు తండ్రి, వెలుగు కుమారుడు ఆ వెలుగును నువ్వు అనుభవిస్తున్నావు చూడు అనుభవమే పరిశుద్ధాత్ముడు అని నాతో అన్నాడు. అంతే నా అనుమానపు తెరలు తొలగి నేను ఇప్పుడు ఈ విషయంలో ఏ అనుమానం లేదు. నేను ఎంతో హాయిగా ఊపిరి పీల్చుకున్నాను. నాకు నా ప్రభువుకు అడ్డుగా వచ్చిన దాన్ని ఎదిరించే శక్తిని దేవుడు నాకు అనుగ్రహించాడు.

ఇంతలో ఆ సేవకులు మళ్ళి నా దగ్గరకు వచ్చి తలుపు కొట్టారు. నేను వెళ్ళి తలుపు తీశాను. చెప్పరాని కోపం వచ్చింది. ఎలా అన్నానో నాకు తెలియదు "గెటౌట్ ఫ్రమ్‌హియర్" అన్నాను. అలానే వాళ్ళు నావైపు చూస్తున్నారు. నేను ఇంకొకసారి నా దగ్గరకు వస్తే మర్యాద దక్కదు అన్నాను. వాళ్ళు వెళ్ళి పోయారు.

ఆనాటి నుండి నాకు ప్రభువుకు మధ్య వచ్చిన ప్రతి ఆటంకాన్ని నిర్మూఖమాటంగా ఖండిస్తాను.

ఈ సేవా పరిచర్యలో ఈ సంఘటన నాకు ఎంతో మేలు చేస్తున్నది దేవునికి నా హృదయపూర్వక వందనాలు.

శ్రీమతి.రత్నకుమారి, కరీంనగర్.

# ఒకే మార్గం.

### పి.వి. దేవకరుణమ్మ, రిటైర్డ్ హెచ్.ఎం.. చీమకుర్తి.

ఒక వ్యక్తి లేక మనిషి ఏ మతంలోనైన ఉండవచ్చు, లేక కులములోనైన ఉండవచ్చు, కాని ఆ వ్యక్తి మార్గంలోనికి రావాలి. నేనే మార్గమని **యోహాను 14:6** లో ప్రభువు చెప్పాడు. మనోనేత్రాలు తెరవబడాలి. ఎన్నిమతాలు, ఎన్నికులాలు, ఎన్ని తెగలు మరెన్ని ఉన్నా మార్గం ఒకటే. అదే సిలువ మార్గం సిలువ దగ్గరకు వచ్చిన వాళ్ళకే పరలోకం లేక మోక్షం. సిలువ దగ్గరకు రాని వాళ్ళకు నరకం లేక అగ్నిగుండం తథ్యం. క్రైస్తవ్యం మతం కాదు. యేసుక్రీస్తు మతం స్థాపించడానికి రాలేదు. మత మార్పిడి అక్కరలేదు. మనస్సు మార్చుకొని రావాలి. యేసనగా రక్షకుడు, క్రీస్తు అనగా అభిషిక్తుడు. పాపులను రక్షించటానికి పాపుల రక్షకుడుగా, లోక రక్షకుడుగా సిలువలో ప్రాణం పెట్టి రక్తమంతా కార్చి, చనిపోయి తిరిగి మూడవనాడు – మృత్యుంజయుడై లేచి పరమునకెళ్ళాడు. తిరిగి రాబోవుచున్నాడు. అలా ఆయన చేయకపోతే దేవుడే కాదు. అన్ని దేవతలలాంటి వాడుగా మిగిలిపోయేవాడు. యేసుక్రీస్తు అన్ని దేవతల్లాంటివాడు కాదు. ఈయన ప్రత్యేకమైన శాంతి దూత, శాంతిదాత, సర్వలోక రక్షకుడు. పాపులను రక్షించుటకు యేసుక్రీస్తు లోకమునకు వచ్చెను. **1యోహా 1:7** ప్రకారం పాపాలు ఒప్పుకొని పశ్చాత్తాపం పడినవారు సిలువరక్తంలో కడుక్కొని నీటి ద్వారా శుద్ధీకరించపబడిన తరువాతనే మరణానంతరం పరిశుద్ధ లోకానికి లేక దేవుడుండే లోకానికి వెళతారు. మనముండేది పాపలోకం, ఇది మాయలోకం, నీతి, నిజాయితిలేని భ్రష్టలోకం, ఇది స్థిరమైనది కాదు. ఆ పైలోకం స్థిరమైనది. మనుష్యులు ఎన్ని మతాలు సృష్టించుకున్నా దేవుని మార్గం ఆయన సంకల్పం ఆయన ఏర్పాటు ఒకటే కాబట్టి.. పాపులైన వారు ఎన్నైనా సృష్టించుకుంటారు. దైవమార్గం ఒక్కటే. అదే పరిశుద్ధ మార్గం, నీతిమార్గం, సిలువ మార్గం, **హెబ్రీ 10:19,20.** యేసు మనకొరకు ప్రతిష్టించిన మార్గం, అనగా నూతనమైనదియు, జీవముగలదియు, ఆయన శరీరమను తెర ద్వారా యేర్పరచబడినదియునైన ఈ మార్గంలోనికి వస్తేనే రక్షణ. నీ సంగతేమిటి...? **(సమాప్తం)**




## గొప్ప ఆహ్వానము



**ప్రతి నెల రెండవ శుక్రవారము**

**రాత్రి 10 గంటల నుండి ఉదయం 4 గంటల వరకు**

**సంపూర్ణ రాత్రి ప్రార్థన జరుగును**

**స్థలము :** యు.సి.యల్.ఐ. చర్చి, బాప్టిస్ట్ ప్రేయర్ హాల్ దగ్గర,
ప్రార్థన కొండ (ఒంగోలు కొండ), కొండమిట్ట, ఒంగోలు – 523 001

**మీ వ్యక్తిగత, కుటుంబ అవసరతల కొరకు, అన్ని సమస్యల కొరకు ప్రార్థనలు చేయుబడును. రండి కలిసి ప్రభుని ఆరాధించెదము.**

**సెల్: 99088 22 365**

# అమృతధార



(కొండెపోగు బి. డెవిడ్ లివింగ్‌స్టన్, మార్కాపురం)

## రక్తంలో నీళ్ళున్నాయి.

యేసుప్రభువు వారు తన సిలువ మరణానికి ముందు యూదులతో మాట్లాడుతూ "నా శరీరము నిజమైన ఆహారమును, నా రక్తము నిజమైన పానమునై యున్నవి" అన్నారు. **(యోహాను 6 :55)** ప్రభువువారు మాట్లాడిన ఆ మాటను బట్టి చాలామంది అభ్యంతరపడ్డారు.

ఆయన రక్తం ప్రతి పాపము నుండి మనల్ని పవిత్ర పరచును అంటుంది బైబిల్. ఆయన రక్తంలో మానవ హృదయ కల్మషాన్ని కడిగివేయగల నీరు ఉంది. ఆత్మ దప్పికను తీర్చగల జీవజలం ఉంది.

యేసుప్రభువు పలికిన పై మాటలు ఆత్మీయమైన ఆకలి, దప్పులను గూర్చినవి. అయితే అక్షరార్ధంగా ఆలోచించినట్లయితే రక్తంలో నీళ్ళు ఉన్నాయని సైన్సు చెబుతుంది. శారీరక ధర్మాశాస్త్రరీత్యా రక్తం ఒక ద్రవరూపక కణజాలం. అంటే కణాలతో నిండిన ఒక ప్రవాహం అన్నమాట. రక్తంలో ఎర్ర రక్తకణాలు, తెల్లరక్తకణాలు, రక్తఫలకికలు అన్నీ కలిసి 45 శాతం ఉండగా, మిగిలిన 55 శాతం ప్లాస్మాద్రవం! ఇదొక వర్ణరహిత ద్రవం. ఈ ద్రవంలో ఉన్నదేమిటి? 95 శాతం నీరు, మిగిలిన 5 శాతం కర్బన, ఆ కర్బన పదార్ధాలు రక్తంలోని ఈ ప్లాస్మాద్రవంలో రక్తకణాలు తేలియాడుతూ ప్రవహిస్తూ ఉంటాయి. ప్లాస్మాద్రవంలో ఈ నీటి ద్వారా శరీరానికి అవసరమైన పోషక పదార్ధాలు సరఫరా అవుతాయి. ఆహారం జీర్ణమై ప్రేగు గోడల ద్వారా రక్తంలోనికి పీల్చుకోబడుతుంది. అట్లా శోషించబడిన పోషక పదార్ధాలు రక్తం ద్వారా (రక్తంలోని ప్లాస్మాద్రవం ద్వారా) శరీరంలోని అన్ని భాగాలకు చేరతాయి. అందుచేత శరీరంలోని కణజాలాలు సజీవంగా, శరీరం తేజోవంతంగా ఉంటుంది.

యేసుప్రభువు ఆదియందున్న వాక్యం! శరీరధారియైన వాక్కు వాక్యమైయున్న క్రీస్తే మన జీవజలం. అంటే గ్రంధస్థమైయున్న దేవుని మాటలున్న బైబిల్ మన ఆత్మీయ ఆహారం. మన దప్పితీర్చే జీవజలం. వాక్యమనే జీవజలం అద్భుతమైన పోషకపదార్ధాల్ని కలిగివుంది. అందుకనే యేసు రక్షకుడు ఒక మాట అన్నాడు. "మనుష్యుడు రొట్టె వలన జీవించడు కాని దేవుని నోట నుండి వచ్చు ప్రతిమాట వలనను జీవించును" **(మత్తయి 4:4)** రక్తంలోని ప్లాస్మాద్రవంలో ఉండే పోషక పదార్ధాలు శరీరాన్ని ఎలా జీవింపజేస్తున్నాయో, క్రీస్తు సిలువలో కార్చిన రక్తం మన ఆత్మల్ని జీవించేలాచేస్తున్నది. అందుకనే యేసుప్రభువు వారు "ఇదే పరలోకము నుండి దిగివచ్చిన ఆహారము... ఈ ఆహారము తినువాడు ఎల్లప్పుడును జీవించునని" అన్నారు. **(యోహాను 6:58).** ఆయన శరీరము, ఆయన రక్తము ఇపుడు వాక్యమనే అమృతధారే!

## రక్తధారలో ఉదయించిన సంఘువధువు :

దేవుడు ఆది నరుడైన ఆదామును సృజించిన తర్వాత అతనికి ఒక తోడు ఉండాలని భావించాడు. ఆయన ఆదాముకు గాఢనిద్ర కలుగజేసి ఒక ప్రక్కటెముకను తీసి స్త్రీని కలుగజేసెనని మనకు దైవగ్రంథం చెబుతుంది. అంటే దేవుడు ఆదాము ప్రక్కభాగాన్ని గాయపరిచాడు. ఆదాము గాయపరచబడిన ప్రక్కనుండి హవ్వ కలుగజేయబడింది. ఆదాముకు వధువుగా మారింది.

అదే క్రమంలో దేవుడు కడపటి ఆదాము అయిన యేసుప్రభును గాయపర్చాడు. ఆదాము శరీరంలో ఒక్క భాగం గాయపర్చబడగా యేసు శరీరమంతా గాయాల పాలైంది. ఆయన ప్రక్కభాగము గాయపర్చబడింది. గాయపడిన ప్రక్కనుండి యేసుప్రభువుకు వధువు సమకూరింది. అదే వధువైన క్రీస్తు సంఘం. ప్రతి జననంలో రక్తస్రావం అనివార్యం. సంఘ వధువును దేవుడు కలుగ జేసినప్పుడు యేసుప్రభువు తన రక్తమంతా ధారపోసాడు. అందుకే సంఘం రక్తమిచ్చి కొనబడినది. రక్తధారనుండి

జన్మించినది. ఇదొక మార్మిక సత్యం.

యేసుప్రభువు సిలువపై మరణించినపుడు మహావేదన అనుభవించాడు. సిలువ మరణానికి ముందు గెత్సెమనెలో ఆయన రక్తస్వేదం కార్చాడు (లూకా 22:44) "మెడికల్ యాస్‌పెక్ట్స్ ఆఫ్ క్రూసిఫిక్షన్" అనే వ్యాసంలో డా॥ డేవిడ్ థెరిసాకా రక్త స్వేదాన్ని గూర్చి వివరించారు. ఈ పరిణామాన్ని వైద్యశాస్త్రం హిమోహైడ్రోసిస్ లేదా హిమటో హైడ్రోసిస్‌గా పేర్కొన్నది.

"స్వేదం ద్వారా రక్తం రావడం ఒక అరుదైన విషయం" శరీర ధర్మశాస్త్ర నిపుణుడు "ఎడ్వర్డ్స్" తెలియజేసే దేమిటంటే ఒక వ్యక్తి తీవ్రమైన షాక్‌కు ఒత్తిడికి లోనైనపుడు స్వేదరంధ్రాల చుట్టూ ఉండే రక్త కేశనాళికలు చిట్లిపోతాయి. రక్తం స్రవిస్తుంది. అదే స్వేదరంధ్రాల ద్వారా బయటికి వస్తుంది. ఇట్లా జరిగే అవకాశం అసలు ఉందా! అంటే ఉందని ఋజువు పరుస్తూ వైద్యశాస్త్ర చరిత్రలో జరిగిన సంఘటనలు ఉన్నాయి.

గెత్సెమనెలో యేసుప్రభువు మరణమగునంతగా వేదన పడినట్టు చూడగలము **(మత్తయి 26 :27,28).** ఆయన వ్యసనాక్రాంతునిగాను, వ్యాధిననుభవించినవానిగా నాయెను అంటుంది బైబిల్.

ఆయన సిలువలో మరణించినప్పుడు మహావేదన అనుభవించాడు. "సైనికులలో ఒకడు ఈటెతో ఆయన ప్రక్కను పొడిచెను వెంటనే రక్తమును నీళ్ళును కారెను" **(యోహాను 19:34).** ఆయన మానవ రక్షణార్థమై తన రక్తాన్ని చిందించాడు.

ఎందుకంటే రక్తం చిందించనిదే పాపక్షమాపణ లేదు అంటుంది బైబిల్. ఆయన రక్తధార జగత్తును రక్షించే అమృతధార.

## కుడిప్రక్క నుండి అమృతధార :

యెహెజ్కేలు 47వ అధ్యాయంలో మొదటి వచనం ప్రకారం నీళ్ళు బలిపీఠానికి దక్షిణముగా మందిరము కుడిప్రక్కనుండి పారుతూ ఉన్నట్టు వ్రాయబడింది. ఆ నీళ్ళు అమూల్యమైన నదిగా మారినట్లు అనేక జలచరాల్ని బ్రతికించినట్లు చూడగలం. ఆ నదీతీరాన ఆకులువాడని, కాయలు రాలని వింతైన వృక్షాలున్నట్టు వ్రాయబడి ఉంది. ఆ నది నిజంగా అమృతధారే! అది పరిశుద్ధ స్థలం నుండి పారుతున్నది అంటుంది వాక్యం.

ఇక్కడ గమనించదగ్గ విషయం కుడిప్రక్క నుండి ఈ నది పుట్టుట. పరిశుద్ధవట్టణమైన పరమ యెరూషలేములో యేసుప్రభువు తండ్రి కుడిప్రక్కన ఆశీనుడైనట్టు బైబిల్ చెబుతున్నది. "కుడిప్రక్క" అనే స్థలం నిర్దేశనం యేసుప్రభువును సూచిస్తూ ఉన్నది. ఆయన తండ్రి కుడిప్రక్కనున్నవాడు. ఈ జీవజలనది కుడిప్రక్కనుండి ఉద్భవించడం జీవజలనది పుట్టుక స్థానం యేసుప్రభువేననే సత్యాన్ని ఆవిష్కరిస్తున్నది. ఆయనే జీవజలప్రదాత అని ఋజువుపరుస్తున్నది.

అందుకే ప్రభువు ఇలా అన్నారు. "ఎవడైనను దప్పిగొనిన యెడల నా యొద్దకు వచ్చి దప్పి తీర్చు కొనవలెను" యోహాను 7 :37.

**అమృతధార ఉపసంహారం :**

1. కోరహు కుమారులు ఏనాడో ఒక నది కలదు అంటూ గానం చేశారు.
2. దేవుడు ఏదేనులో మొదట కలుగజేసిన నది అమృతధార.
3. ఏదేను నుండి పుట్టిన నదే ప్రపంచంలోని నదులన్నిటికి మూలం.
4. ఏదేను నుండి ప్రవహించిన నదీ తీరాల్లో ఉత్కృష్టమైన నాగరికతలు వెలిశాయి.
5. నది యేసుప్రభువుకు సాదృశ్యంగా ఉంది.
6. నీటికి స్వస్థతా శక్తి ఉంది. క్రీస్తు అనే అమృతధార మనల్ని స్వస్థుల్ని చేస్తుంది.
7. నీటినుండి జన్మించింది మొదటి జన్మకాగా తిరిగి నీటిలో నుండి సాదృశ్యరూపకంగా లేవడం రెండవ జన్మః
8. ప్రీ ఆదామిక్ యుగంలో ప్రవహించిన అమృతధారవల్లే ఔషధమొక్కలు ఉద్భవించాయి.
9. ఏడు ఆకాశాలకు అవల జలధారలు ఉన్నాయి.

**మిగతాది 13 వ పేజీలో..**

సాక్ష్యము

5

# ఆచార్య రాయసం రాధాకృష్ణ మూర్తి

మొదట నేను మెన్నోనైటు సోదర సంఘంలో సేవకు అభిషేకించబడ్డాను. అయితే సంఘపరిధి దాటి, నా సేవ బయటికి ప్రసరించింది. నాకు బాప్తీస్మమిచ్చిన మిషనరీ హెట్.జి.క్రాన్. ప్రభువునందు నిద్రిస్తూ నన్ను జ్ఞాపకం చేసుకున్నాడు. అలాగే మిస్ ఎడిటర్ అనే మిషనరీ సోదరి మా గురించి ఎంతో ప్రయాసపడిన ప్రియ బాంధవి, ఆమె కూడా ప్రభువునందు నిద్రించింది. రెవ. పి.వి. బాల్బన్ నా సేవాభిషేక కార్యక్రమం నిర్వహించిన సోదరుడు. ఆయన కూడా ఇప్పుడు ప్రభువు వద్ద ఉన్నారు. వివిధ అనుభవాల తోరణాలు నా జీవితప్రాంగణంలో వేలాడుతున్నాయి.

నన్ను విప్లవాత్మంగా మారుస్తూ వచ్చిన బైబిలు వచనాలు నాలుగు, **రోమా 3:23.6:23. యాకోబు 1:12. ప్రకటన 3:20.** దేవుడు అగ్ని నుండి తీసిన కొరివిని నేను. నేనేమై ఉన్నానో అది దేవుని కృప మాత్రమే! ఇది నా క్లుప్త సాక్ష్యం. త్వరలో మరిన్ని వివరాలతో నా జీవిత యాత్రను పుస్తక రూపంలో వెలువరిస్తాను.

మాకు నలుగురు పిల్లలు. విజయ, పృద్వీరాజ్, జోత్స్న, ప్రసన్న, విజయ భర్త మురళీ, వెస్ట్ బెంగాల్ రైల్వేస్‌లో స్టేషను మాస్టరుగా పనిచేస్తున్నాడు. వారికి ఇద్దరు పిల్లలు. పృద్వీరాజ్ ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో స్టాఫ్ రిపోర్టరుగా పనిచేస్తున్నాడు. పృద్వీరాజ్ భార్య గిరిజ మహిళా మాంటిసోరి కళాశాలలో లెక్టరర్‌గా పనిచేస్తోంది. వీరికి ఇద్దరు పిల్లలు. మూడు జోత్స్న, హైదరాబాద్, ఆంధ్రాబ్యాంకులో పనిచేస్తోంది. అందరికంటే చిన్నది. ప్రసన్న భర్త కుమార్. ఇద్దరు హైదరాబాద్ ఎ.జి. ఆఫీస్‌లో పనిచేస్తున్నారు.

మా కుటుంబమంతా క్రీస్తునందు మీకు శుభాకాంక్షలు తెలుపుచున్నాము.

**శ్రీమతి ఆరార్కేగారి రక్షణ సాక్ష్యం.**

నా పేరు వరలక్ష్మి. మా పుట్టిల్లు గుంటూరు. నేను పుట్టింది నిష్టగల బ్రాహ్మణ కుటుంబం. నా 15ఏట ఆరార్కేమూర్తిగారితో నాకు వివాహము అయింది. వివాహం కాగానే వారితో కాపురానికి మహబూబ్‌నగర్ వెళ్ళాను. మావారు అక్కడ హైస్కూలులో పనిచేస్తు, తీరిక సమయంలో మిషనరీలకు తెలుగు భాష నేర్పుతూ ఉండేవారు. నేను విగ్రహారాధనలో సతమతమయ్యే దానిని. వ్రతాలు, నోములు, ఉపవాసాలు, పూజ పునస్కారాలు మా అమ్మ నాకు చిన్నప్పటి నుంచి నేర్పింది. ఆయన నా భర్త కాబట్టి హైందవ స్త్రీగా నా ధర్మం నెరవేర్చుకొనేందుకు ప్రయత్నించారు. ప్రతిరోజు నానా దేవుళ్ళకు మొక్కుకునే దాన్ని. తెల్ల దొరల దగ్గరికి ఎక్కువగా వెడతారు. కొంపదీసి తమ మతంతో కలుపుకుంటారేమో అని, అలాంటిది జరగ కూడదని ముక్కోటిదేవతలకు మొక్కేదాన్ని. పండగలను పట్టుదలగా పాటించేదాన్ని, మూర్తిగారు ఏదో ఉదాసీనంగా ఉండటం నేను పసిగట్టాను. అంచేత నా మత నిష్ట ఇంకా ఉధృతమయింది. మేము నారాయణ పేటలో కాపురం పెట్టాం. నా దగ్గరికి ఆడపాదడపా బైబిలు విషయాలు మాట్లాడటానికి వారు వీరు వచ్చినా, నేను చోటు పెట్టేదాన్ని కాదు. విగ్రహారాధనలో నాకు తాత్కాలికమైన తృప్తి కలిగేది. మా అమ్మాయి విజయ ఎక్కువకాలం అమ్మమ్మ దగ్గరే పెరిగింది. తరువాత మాకు పృద్వీరాజు అనే కుమారుడు కలిగాడు. ఆ నాటి సంఘటన నేన్నెడూ మరువలేను. 1962 సంవత్సరం నవంబర్ నెల. మూర్తిగారు శంషాబాదులో మిషనెరీలకు తెలుగు నేర్పుతూ ఉండేవారు.

ఆ రోజు ఆదివారం. అది మిషన్ కాంపౌండు అందరు స్త్రీలు గుడికి వెలుతున్నారు. నేను కిటికీలోనించి చూచాను. అందరూ పిల్లలతో చర్చికి వెలుతున్నారు. నాకు వంట్లో సుస్తీగా ఉంది. జర్వం వచ్చినట్లుగా ఉంది. మూర్తిగారు ఊళ్ళోలేరు. నాకెందుకో గుడికి వెళ్ళాలని బుద్ధిపుట్టింది. వెంటనే సిద్ధమయ్యాను, పిల్లవాడిని చంకనేసుకుని గుడికి వెళ్ళాను. ఆ రోజున బోధకుడు జీవితం తరువాత విషయాన్ని గురించి, తీర్పును గురించి, మాట్లాడుతున్నారు. నాకు భయం వేసింది. యేసుక్రీస్తును తిరస్కరించటమంటే పరలోకాన్ని తిరస్కరించటమే అని,

నరకానికి స్వాగతం పలకటమేనని ఆయన బోధించాడు.

ఆ ప్రబోధములోని ప్రతి మాట నన్నే ఉద్దేశించి నొక్కి వక్కాణించినట్లుయింది. మీటింగ్ అయిపోయ్యాక, నా నవవాడులూ కుందిపోయినట్లయింది. అందరూ వెళ్ళిపోయ్యాక, నేను అక్కడే కూలబడ్డాను. ఎవరో ఒక స్త్రీ నాకు సాయంచేసి, ఇంటికి చేర్చింది. పడుకున్నాను, నిద్రపట్ట లేదు. అక్కడే క్రొత్తనిబంధన ఉంటే, అది తీసుకుని తెరిచాను **యోహాను 3:36** నా దృష్టిని ఆకర్షించింది. "కుమారుని యందు విశ్వాసముంచేవాడే నిత్యజీవం గలవాడు, కుమారుని విధేయుడు కానివాడు జీవము చూడడు. కాని దేవుని ఉగ్రత వాని మీద నిలిచి'" ఉంటుంది.

ఈ వచనం నా అంతరాత్మలో ఘోషరేకెత్తించింది. నేను ఆయనకు విధేయురాలిని కాలేదు. అంచేత నాకు జీవం లేదు. పైగా దేవుని ఉగ్రత రోజు రోజు నేను పేరబెట్టు కుంటున్నాను అనిపించింది. భయంతో నా గుండె వణికిపోయింది. "ప్రభువా! నన్ను క్షమించు, నేనిప్పుడే నిన్నే నా స్వకీయ రక్షకునిగా అంగీకరిస్తున్నాను" అని కన్నీటితో వేడుకున్నాను. మాట తప్పని దేవుడు నా హృదయంలోకి వచ్చాడు. ఆయనకు హృదయ ద్వారం తెరిచాను. ఆయన పిలుపు విన్నాను, ఆయన నన్ను క్షమించాడు. ఆయన తన హస్తంతో ఆ గత పాపాలను కడిగి వేశాడు.

నా భర్త ఇంటికి రాగానే, ఆయనకు ఈ విషయం సవిస్తరంగా చెప్పాను. ఆయన సంతోషానికి హద్దులు లేవు. హైదరాబాదు బేతేలు సోదర సంఘంలో బాప్తీస్మం తీసుకున్నాను. తదాదిగా సేవలో నా భర్తతో సహకరిస్తూ అనేక స్థలాలకు వెళ్ళి సాక్ష్యమిచ్చాను. స్త్రీల మధ్య దేవుడు నన్ను తన సాధనంగా వాడుకున్నాడు. మాకు దేవుడు నలుగురు పిల్లలను అనుగ్రహించాడు. మా కుటుంబం గురించి ప్రార్థించండి. దేవుడు లోకాన్ని ఎంతో ప్రేమించాడు, అయితే రక్షించబడిన మనలన్ను ఇంకా ఎక్కువగా ప్రేమించి, ఇతరులను ఆయా పక్షాన ప్రేమించటానికి మనలను తన రాయబారులుగా ఈ లోకంలో ఉంచాడు. మా బంధువుల రక్షణ భారం మా మీద ఉంది. మా గురించి ప్రార్థించండి దేవునికి స్తోత్రం!

**(సమాప్తం)**

## 11వ పేజీ తరువాయి భాగం

10. అక్షరాల ప్రభు రాకడలో అమృతధార (జీవజలనది)ను కన్నులారా చూస్తాము.

యేసుప్రభువు వారి రెండవరాకడతో ఈ ప్రపంచ గమనము మారిపోతాయి. క్రొత్త ఆకాశము, క్రొత్త భూమి సాక్షాత్కరిస్తాయి. రక్షకుడి పాలనలో ఒక అద్భుతమైన నాగరికత నెలకొనబోతున్నది. కులమత భేదాలు కక్షలు కార్పణ్యాలు లేని కొత్త సమాజం ఉద్భవిస్తుంది. ఆయనను విశ్వసించిన రక్షిత ప్రజలు మహిమ దేహాలతో ఆనంద మయు లౌతారు. వారి నోట ఎల్లప్పుడు ఒక క్రొత్త పాట, జంతువుల మధ్య జాతి వైరుధ్యం ఉండదు. పరిశుద్ధ పట్టణము భూమి మీదకు దిగి వస్తుంది. పరలోక నది పుడమికి అక్షరాల దిగి వస్తుంది. ఆ నది తీరాన జీవవృక్షాలు, అహ్లాదభరితంగా మారిపోయిన నేల, మహిమ దేహులైె విశ్వాసులు, ఈ బ్రహ్మాండమంతట ఏ రాకెట్ అక్కరలేకుండా సంచరించగలిగే స్థితి.

ఆ కొత్త లోకానికి ప్రభూ! నన్ను ఎత్తుకుపో అని హృదయం కోరుకోవడం లేదా? అయితే జీవజల ప్రధాతయైన యేసును ఆశ్రయించు.

''జీవనదిని నా హృదయంలో ప్రవహింప చేయుమయా!...'' అంటూ రక్షకుణ్ణి శరణువేడు. యేసు అనే అమృతధారలో తరించు. ఆమేన్!

అమృతధార రచనలో సంప్రదించిన గ్రంథాలు

1. డేక్స్ ఎనోటేటెడ్ బైబిల్
2. పవిత్రగ్రంథం – జి. ఆర్. క్రో
3. ప్రపంచ నాగరికత – ఆచార్య జేమ్స్ ఎడ్గర్ స్వెయిన్
4. చరిత్రలో ఏం జరిగింది? – గార్డన్ ఛైల్డ్
5. వేదసార రత్నావళి – ఉప్పులూరి గణపతి శాస్త్రి
6. విశ్వదర్శనం – నండూరి రామమోహనరావు
7. తరతరాల భారత చరిత్ర – రొమిల్లా థాపర్
8. "క్రైస్ట్ వర్డ్" ఏప్రిల్ 2001
9. ఇంకా కొన్ని పత్రికలు... వగైరా...

**(సమాప్తం)**

**మీ జీవితానికో అద్భుతం అవసరమా?**

అలాగైతే గుంటూరు, కన్నవారు 4వ లైన్లోని ఎల్షద్దాయ్‌చర్చిలో

**ప్రతినెల రెండవ శనివారం రాత్రి 10గంటల నుండి ఉదయం 5 గంటల వరకు**

ప్రజలందరికీ **జరిగే సంపూర్ణరాత్రి ప్రార్థనారాధన** లో ఆహ్వానం

బంధుమిత్ర సమేతంగా పాల్గొని దైవాశీస్సులు పొందండి.
అంతర్జాతీయ సువార్తికులు, అద్భుతఘడియ T.V.కార్యక్రమ సందేశకులు (9 నిమిషాలు గుండె ఆగి మృతిచెంది యేసుప్రభుని కృపవలన సజీవులైన) **బిషప్ డా॥ శాంతవర్ధన్ గారు** దైవ సందేశమిచ్చి ప్రతిఒక్కరికి ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు.

గమనిక: గుంటూరు, ఎల్షద్దాయ్‌చర్చిలో ప్రతి ఆదివారం ఆరాధన ఉదయం 11-00 గంటల నుండి మధ్యాహ్నం 2-00 గం॥ల వరకు

ప్రతి మూడవ శనివారం సా॥ 6 గం॥ల నుండి రాత్రి 10గం॥ల వరకు విజయవాడ, ప్రభోధబుక్‌సెంటర్, C.S.I ఆడిటోరియంలో వీరిచే మహిమాన్వితసభ జరిగించబడును.
ప్రతి సోమవారం ఉదయం **గం. 6-30 ని.లకు "అద్భుతఘడియ"** T.V కార్యక్రమం '**శుభవార్త**' T.V ఛానల్లో వెలువడును.
అత్యవసరప్రార్థనాఅక్కరలకుఫోన్(0863)2354536,సెల్:09848113886

Email:santhavardhan@yahoo.com.
Web:www.goodnewsmessengers.org.in

**FOR FREE CORRESPONDENCE COURSES WRITE TODAY**

ABUNDANT LIFE STUDIES, P.O. BOX-318,
GUNTUR-522004 (CELL:9959952838)
Website:www.abundantlifestudies.org.in

**సమృద్ధి జీవం అధ్యయనాలు**
(ఇంగ్లీష్, తెలుగు భాషలలో)
ఉచిత కరస్పాండెన్స్ కోర్సుల నిమిత్తం నేడే మాకు వ్రాయండి.
మా అడ్రస్: అబండెంట్ లైఫ్ స్టడీస్, పోస్ట్‌బాక్స్-318,
గుంటూరు-522004 (ఫోన్:9959952838)

**మీ వీడియో, ఆడియో అక్కరలకై సంప్రదించండి**
**జేకి డిజిటల్స్**

1/2 సూర్యటవర్స్(బెంజిసర్కిల్ వద్ద)
నారాచంద్రబాబునాయుడు కాలనీ
విజయవాడ-520010
(ఫోన్:9849819094)

**For your**
**VIDEO & AUDIO NEEDS VISIT**
**JAKIE DIGITALS,**
**VIJAYAWADA-520010**

# సువార్తలేని కరువు ప్రాంతములు

**10 గ్రామములకు ఒక్క సువార్తీకుడు, సంఘకాపరి కూడా లేని సువార్త కరువు ప్రాంతముల విషయములో ఆత్మల భారము కలిగిన సువార్తీకులు, సంఘకాపరులు, మిషన్ ఆర్గనైజేషన్స్ మమ్ములను సంప్రదించినచో పై ప్రాంతముల వివరములు తెలియజేసేదము.**



క్విజ్ 63

# మార్చి నెల ప్రశ్నలు

పాఠకులను వాక్యపు జ్ఞానంలో పెంచటమే ఈ శీర్షిక ఉద్దేశ్యం.

**కీర్తనలు ప్రారంభం 1 నుండి 30 వరకు**

**1. (ఎ). దేవుడు లేడని అనుకొనువారు ఎట్టివారు?**

**(బి). ఎపుడు ఎప్పుడు వారు అట్లు యోచించేదరు?**

**2. యెహోవా మందిరములో ఎంత కాలము జీవించవలెనని దావీదు కోరుకొను చున్నాడు. (మీరు ఎలా కోరుకొను చున్నారు.)**

**ఫిబ్రవరి నెల ప్రశ్నలకు జవాబులు:**

**1. సృష్టిలో అన్ని జీవులకంటే తెలివైనవారు మనుష్యులని చెప్పినది ఎవరు?**

జవాబు : సృష్టిలో అన్ని జీవులకంటే తెలివైనవారు మనుష్యులు అని చెప్పినది "ఎలీహు" **(యోబు 35:11.)**

**2. మేఘములకు దేవుడు ఇచ్చిన పని ఏమి?**

జవాబు : మేఘములు ఉదకబిందువులను, మంచుతో కూడిన వర్షమును కురిపించును. **(యోబు 36:27.28)**

**జవాబులు వ్రాసిన వారు :**

**శ్రీమతి జి. అన్నమ్మ దానియేల్, (నర్సరావుపేట)**

**శాంతాగ్రేస్, (మచిలిపట్నం)**

**పాల్వాయి ధర్మేష్, (కెసముద్రం)**

**బత్తుల ఆనీమేరి, (హైదరాబాదు)**

**శ్రీమతి సి. హెచ్. సంపూర్ణసాల్మన్‌రాజు, (నర్సరావుపేట)**

**ఈ నెల పోషకులు :**

| | | |
|---|---|---|
| బిషప్. డాక్టర్. ఎమ్. ఎస్. శాంతవర్ధన్, | గుంటూర | 2000 |
| శ్రీ యడవల్లి ప్రసాదరా | వరంగల్ | 2000 |
| శ్రీమతి వేదమణి సుబ్బారెడ్డి | పులివెందుల | 1500 |
| డా ॥ హూస్సేనయ్య | బేస్తవారిపేట | 1000 |
| డా॥ కోండేపోగు డేవిడ్ లీవింగ్‌స్టన్ | మార్కాపురం | 1000 |
| శ్రీ జడ్ సి. దేవదానం | కర్నూలు | 1000 |
| శ్రీ కోటపూరి అబ్రాహాము | వేటపాలెం | 1000 |
| శ్రీమతి. డా॥ విజయలక్ష్మి విజయహాస్పటల్ | చీరాల | 1000 |
| శ్రీమతి. కట్టా నాగేశ్వరి భాస్కర్ | హైదరాబాదు | 1000 |
| శ్రీమతి. విక్టోరియా రుక్మిణి | మార్కాపురం | 1000 |
| అపో॥ ఎబినేజరు | హైదరాబాదు | 500 |
| రెవ. కె. విజయచంద్ర | బెంగుళూరు | 500 |
| బ్రదర్. కె. యోహాను | తెనాలి | 500 |
| శ్రీమతి. నయోమి | తెనాలి | 500 |
| శ్రీమతి. దేవకరుణమ్మ | చీమకుర్తి | 500 |
| శ్రీమతి. నిర్మల మ్యాత్యుస్ | ఒంగోలు | 500 |
| రెవ. పి. విక్టర్ అబ్రహాం | కందుకూరు | 500 |
| రెవ. పి. సామ్యేల్ | కందుకూరు | 500 |
| శ్రీ వినయ్ కుమార్ | వేటపాలెం | 300 |
| శ్రీ సంతానం రావు | జమ్మలమడక | 300 |
| రెవ. డేవిడ్ నీలకాంత్ | నెల్లూరు | 200 |
| శ్రీ. జనర్ధనరావు | బెంగుళూరు | 200 |
| శ్రీ. బి. డేవిడ్ ఆనందరావు | ఒంగోలు | 200 |
| శ్రీ. డి. శర్మ | పొన్నూరు | 200 |
| శ్రీమతి. పావని | తెనాలి | 200 |
| శ్రీ. జంగాల ఆనంద్ | ఒంగోలు | 200 |
| పాస్టర్ కల్వరి సుధాకర్ | ఒంగోలు | 150 |
| శ్రీ కావూరి ప్రసాదరావు | ఒంగోలు | 150 |
| శ్రీమతి. యం స్నేహలత | గుంటూరు | 150 |
| శ్రీ. కరాటే వీరభద్రయ | తెనాలి | 150 |
| శ్రీ. తెంట్టు శేఖర్ | విజయవాడ | 150 |
| డా॥ రాజగోపాల్ | ఒంగోలు | 150 |
| శ్రీమతి. కూచిపూడి సౌభాగ్యం | ఒంగోలు | 150 |

పెద్ద కథ

6

# విశ్వాసంలో మరో మెట్టు

1981లో బేస్తవారిపేటలో గవర్నమెంటు లెప్రెసి కంట్రోలు యూనిట్ డ్రైవర్‌గా చేరినాడు డాక్టరు హుస్సేనయ్యగారి వద్ద డ్రైవరుగా సామ్యేలు ఒక సంవత్సరమే పనిచేసాడు. అయినా హుస్సేనయ్యగారి కుటుంబము సామ్యేలును వారి ఇంటిలో ఒకనిగా చూశారు. హుస్సేనయ్యగారి అమ్మ సామ్యేలును మరో కుమారునిగా చూచేది – అందువలన అమ్మకి అప్పుడప్పుడు ఉత్తరం వ్రాస్తుండేవాడు. సామ్యేలు హుస్సేనయ్యగారి వద్ద డ్రైవరుగా ఉన్నప్పుడు ఆయనకు 8సం॥ అరుణ, 6సం॥ వసుంధర , గిరిధర్ ముగ్గురు చిన్నపిల్లలు, అమ్మకి ఉత్తరం వ్రాసేవాడు కాని మరలా ఆమె దగ్గరనుండి జవాబు ఎన్నడు ఆశించలేదు. కాని ఓ రోజు వసుంధర అమ్మకి బదులుగా జవాబు వ్రాసింది అందువలన హుస్సేనయ్యగారి కుటుంబముతో పరిచయము తెగిపోలేదు.

పెద్దమ్మాయికి వివాహము అయి సికింద్రబాదులో ఉన్నదని – వసుంధర – బాబు చదువుతున్నారు.

▪ ▪ ▪

సామ్యేలుకు తన తండ్రి ఆఫీసులో దొరికిన కాగితాలన్ని పుస్తకాలుగా బైండు చేసికొంటే ఆడమ్స్‌క్లర్కుగారి బైబిలు కామెంటరీ తయారయింది. ఆ కామెంటరీ సామ్యేలుకు దేవుడిచ్చిన బహుమానము – పాతనింబధనలో మొదటి అయిదు పుస్తకాలు – క్రొత్తనిబంధనలో మొదటి నాలుగు పుస్తకాలు మాత్రం దొరకలేదు. అవి చదవటం దేవునిచిత్తము కాదు కామాల అని సరిపెట్టుకొన్నాడు. ఆడమ్స్‌క్లర్కుకి ప్రపంచములోని అన్ని సాహిత్యాలు తెలుసు, వేదాలు తెలుసు, తెలుగులో ఉన్న గీతగొవిందం తెలుసు, యూరప్‌లో ఉన్న రచనలన్ని తెలుసు – ఆయన బైబిల్ కామెంటరీ 50 సంవత్సరాలు చేసాడు. 30 సంవత్సరాలు పాతనిబంధన మలాకి గ్రంధము మార్చినెల 28 – 1825సం॥లో ముగించి తర్వాత క్రొత్తనిబంధన 20సం॥ కామెంటరీ వ్రాసి ముగించారు. ఆడమ్స్ క్లర్కుగారి కామెంటరీ ద్వారా ఎంతో చరిత్ర తెలుసుకొన్నాడు సామ్యేలు.

అందువలన బర్నబా పుస్తకం వ్రాయటానికి వీలుకలిగింది. ఇంకా కొన్ని పుస్తకాలు ప్రభువు పంపించాడు – సామ్యేలు ఏ పుస్తకం వ్రాయమొదలుపెడితే దానికి సంబందించిన పుస్తకాలు ప్రభువు ఎవరిద్వారానో ఒకరి ద్వారా అందజేస్తున్నాడని సామ్యేలు గ్రహించాడు.

బర్నబా పుస్తకము ప్రింటింగ్ పూర్తయ్యేనాటికి తెలుగు క్రైస్తవలోకములో దేవుని వాజ్మయాన్ని అడ్డంపెట్టుకొని మోసం చేసేవాళ్ళు చాలమంది పరిచయమయి సామ్యేలు చాల మోసపోయాడు. అయినా ఇటువంటి పాఠాలు తెలుసుకోవటానికి ఎవరయినా కొంతమూల్యం చెల్లించాలి అని తెలుసుకొన్నాడు.

పౌలుగారిని తార్సునుండి అంతియొకయకు తీసికొని వచ్చి మార్కుగారి విషయంలో విభేదించి వేరైపోయిన బర్నాబాగారి మరణంతో పౌలు చరిత్ర రెండవభాగము పూర్తయింది. తార్సులో రాతివేతలవలన మరణించిన పౌలును దేవుడు బ్రతికించినప్పుడు చూసిన తిమోతి కలయికతో పౌలుగారి జీవితము మూడవపుస్తకం తిమోతి ప్రారంభించాడు.

1998లో తన రెండవ కుమారుని ఇమ్మానియేలును ఎడిటర్‌గా ఓ క్రైస్తవ ఆధ్యాత్మిక మాసపత్రిక ప్రారంభించటానికి కలక్టరు ఆఫీసులో అప్లికేషన్ ఇచ్చివచ్చాడు అయితే తర్వాత ఆ సంగతి మర్చిపోయాడు.

ఓ రోజు ఇమ్మానియేలు 'నిత్యజీవజలము' అనే మాసపత్రికకు ఏదైనా ఓ వ్యాసం వ్రాయమని అడిగాడు. ఇమ్మానియేలు బి.యల్. చదివాడు కాని దేవునిసేవ చేయ్యాలని తలంపుతో అనేక కార్యక్రమాలు చేస్తున్నాడు

– వాటిలో 'నిత్యజీవజలము' అనే మాసపత్రిక ఒకటి అని ఇందుకు అయేఖర్చు వాని చిన్నాయనలు కాని మరెవరయిన ఇస్తున్నారెమో అనుకొన్నాడు సామ్యేలు.

ప్రతినెల సంపాదకీయం వ్రాస్తూ – సామ్యేలు రచిస్తున్న ఓ నవలను సీరియల్‌గా వేస్తుండేవారు.

ఓ రోజు ఇంటికి దగ్గరలో ఉన్న చిల్లరకొట్టుకు వెళ్ళాడు – చుట్టుప్రక్కల ఉండే బుడబుక్కలు వాళ్ళు చాలమంది గుంపుగా ఆ కిరాణా కొట్టువద్ద ఉన్నారు. షాపు యజమాని కాగితం మీద 2రూపాయలకు కారం – 2రూ చింతపండు ఇంకా ఏవో వ్రాసి 9రూపాయలు ఇవ్వండి అని ఆ చీటి అక్కడకూర్చున్న యవ్వనస్తునికి ఇచ్చాడు. సామ్యేలు అటుచూస్తే పత్రికనడుపుతున్న తన కుమారుడు కనిపించాడు. 9 రూపాయలు చిల్లర సరుకులుకొన్న – నువ్వు పత్రిక ఎలా నడుపుతున్నావు? అని అడిగాడు పత్రికకు దేవుడిచ్చిన డబ్బుతో పత్రిక – నా ఇంటికి దేవుడిచ్చిన దానితో ఇల్లు గడుపుకొంటాను అన్నాడు. తన కుమారుని విశ్వాస జీవితాన్ని చూసిన సామ్యేలు నిత్యజీవజలము కేవలం దేవునియందలి విశ్వాసము మీదనే నడుస్తున్నదని తెలిసికొని అప్పటినుండి తన కుమారునికి అన్ని విషయాలలో అండగా ఉండాలని నిశ్చయించుకొన్నాడు. 1992లో డాక్టరు మురళి కంటి ఆపరేషన్ చేసిన నాటనుండి సామ్యేలుతో స్నేహముగా ఉండేవాడు. వారానికి ఒక్కసారయినా – ఆయన క్లినిక్‌లోగాని సామ్యేలు ఇంటివద్ద కాని కలుసుకొంటుండేవారు. వ్రాసిన నవలలు చదువు తుండేవాడు సామేలు.

హైదరాబాదులోని లాయరు సురేష్ కుమార్ వద్దకు వెళ్ళాడు సామ్యేలు. మీలాగ పెన్సన్ కొరకు వేసిన కేసులు వేలకొలది నిలచి ఉన్నాయి. జడ్జిగారు ఏదైన నా కేసు తీసుకొంటే కాని, పనిజరగదు. ఈ జడ్జిగారు మారిపోతేనే కాని, నేనేమయిన ప్రయత్నించగలను అప్పటి దాక మనం ఏమి చెయ్యలేము అన్నాడు.

హైదరాబాద్‌లో ఇప్పుడు సామ్యేలు సంతానము నలుగురు పిల్లలు ఉన్నారు. చనిపోయిన భార్య పుష్పాంజలికి ఒక కుమార్తె రణిత ఒక కుమారుడు ఏలియా చక్రవర్తి – హైదరాబాదు బంజారాహిల్స్‌లో ఉండి ఉద్యోగం చేస్తున్నారు. 1998 నవంబరులో ట్రిబ్యూనల్‌లో తన రిటైల్‌మెంటు కోసమును పెన్షన్ కోసం వేసిన దావాలో జడ్జిమెంటు సారాంశము – పిటిషనర్ 1998 నాటికి 58 సంవత్సరముల వయసు నిండినందువలన అతను మాములుగానే రిటరైనట్లు తీర్మానము అని జర్జిమెంటు ఇచ్చారు. కాని పెన్షన్ విషయం జడ్జిగారు చెప్పలేదు. – పెన్షన్ కోసం మీరు మరల కోర్టుకు వెళ్ళవలసియున్నదని చెప్పారు. కాని సామ్యేలుకు ఆ విషయంలో ఆసక్తి పోయింది. పైగా కోర్టుకు వెళ్ళాలంటే డబ్బులు కావలసియున్నది.

ఓ రోజు సామ్యేలు ఆఫీసు ముందు రిక్షా ఆగింది. అందులో నుండి ఒకామె దిగి సామూ అంటూ ఆత్మీయంగా పిలిచింది. ఇప్పటికి 40 సంవత్సరాల క్రితము ఒంగోలు వాస్తవ్యులే కాని ఇప్పుడు హైదరబాదులో సిద్ధపడినారు – ఆమె పేరు ప్రమీల. 40 సంవత్సరాలక్రితం వారిది వీరిది ఒకే ఇల్లుగా 8 సం॥ జీవించారు. ఇప్పుడు దేవుని దయవలన కలసికొన్నారు. ప్రమీలకి ఒక కుమార్తె ఇద్దరు కుమారులు అల్లుడు హైకోర్టు లాయరు కనుక పెన్షన్ కోసం తన అల్లుని సంప్రదించమని చెప్పింది.

కొన్నిరోజుల తర్వాత హైదరబాదు వెళ్ళాడు సామ్యేలు. ప్రమీల అల్లుని పేరు జేబజ్ సామ్యేలు – తన దగ్గర ఉన్న కాగితాలు అన్ని జేబజ్ గారికి అప్పచెప్పాడు. అవన్నీ క్షుణ్ణంగా పరిశీలించి అన్ని సరీగానే ఉన్నవి. రెండు నెలలలో మీకు పెన్షన్ వస్తుంది అని చెప్పారు. సామ్యేలు తన కుమార్తె రణిత దగ్గరకి వెళ్ళాడు.

గుంటూరు (జిల్లా) భట్టిప్రోలు మండలం జిలుగువారిపాలెం పెదపులివరు వాస్తవ్యులు, శ్రీ యెండ్రపాటి సంగీతరావుగారి పెద్దకుమారుడు శ్రీనివాసులు హైదరాబాద్‌లో సివిల్ ఇంజినీరుగా పని చేస్తున్నారు.

**(సశేషం)**

# విలియంకేరి (1761 - 1834)

పదునాలుగేళ్ళ క్రితం కీ.శే. రెవ. దానం. ఇశ్రాయేలు గారు ఎవాంజిలిజం డైరెక్టర్‌గా, విలియంకేరి బైసెంటినరి కోఆర్డినేటర్‌గా పనిచేస్తున్నప్పుడు వారి రచించి, యస్.టి.బి.సి. ద్వారా విడుదల చేసిన ఒక చిన్న పుస్తక సంకలనం నుండి.

**"దేవుని నుండి గొప్పకార్యాలు ఎదురు చూడు దేవుని కొరకు గొప్పకార్యాలు సాధించు"**

**విలియంకేరి**

విలియంకేరి జీవితము ఒక అసాధారణ చరిత్ర. ఆయన భక్తి విశ్వాసము, సువార్త పరిచర్య, ప్రార్ధనా జీవితం, బైబిలు పరిశోధన, భాషల పరిజ్ఞానము మన ఊహల కందదు. సువార్త ప్రచురణ యందలి విశేషాసక్తి మనకు కనువిప్పు కల్గిసుంది. "ఫాదర్ ఆఫ్ మోడ్రన్ మిషన్స్" అని పేర్గాంచిన విలియం కేరి, తన పరిచర్య పరిమళింపజేసాడు. మతసంస్కర్తగా సంస్కృత భాషాపండితుడుగా, బెంగాలీ భాషాపండితుడుగా కళాశాలలో సాటిలేని పాండిత్యము సంపాదించుకొన్నాడు. అన్నిటి కంటే తాను నమ్మిన యేసుక్రీస్తును గూర్చి తాను నివసిస్తున్న జనుల మధ్య ప్రకటించాడు. అందుకే ఆయన జీవితములో "గడ్డిఎండును, పువ్వరాలును అయితే దేవుని వాక్యము నిత్యము నిలుచును" అను వాక్యము నెరవేరింది. రెండు వందల సంవత్సరముల పండుగ జరుపుకొనుటకు దారి తీసింది. విలియం కేరి ద్విశాబ్ధ మహోత్సవములు 1993 నవంబరు 13,14 తేది లలో కలకత్తాలో జరిగింది.

**విలియం కేరి జీవిత విశేషాలు**

1. పాదరక్షల తయారి.
2. భాషాకోవిదుడు
3. ఆత్మల సంపాదకుడు
4. సెరంపూర్ కళాశాల స్థాపకుడు
5. విజయవీరుడు

**1. పాదరక్షల తయారి.**

విలియం కేరి 1761 సం. ఆగష్టు 17 తేదిన జన్మించాడు. తండ్రి ఉపాధ్యాయుడు. సంఘ పరిచర్యలో తోడ్పడేవాడు. తనకు పిల్లలెక్కువయినందున వారికి సరియైన విద్యావసతులు కల్పించలేకపోయాడు. తన బాల్య దినాల్లో వారి ఆర్ధిక పరిస్థితి అంత బాగలేదు. అందుచేత చెప్పుల అంగడిలో పనికి చేరి, పాత బూట్లు కొని వాటిని మరమత్తు చేసి, తిరిగి అమ్మి, కొద్దిగా డబ్బు గడించేవాడు. ఒకప్పుడు ఒక షిల్లింగు దొంగిలించి, పశ్చాత్తాపుడయి 12 మైళ్ళు నడిచిపోయి విశ్వాసుల బాప్తీస్మము పొందెను, తన 17 వ యేట సువార్త సేవకై అంకితము చేసుకొన్నాడు. చెప్పుల అంగడిలో తీరిక సమయాల్లో ప్రపంచ పటమును తిలకిస్తు గ్రీకు, హెబ్రీ, జర్మనీ, డచ్, లాటిన్ భాషలు నేర్చుకొన్నాడు. థామస్ కుక్ సముద్ర ప్రయాణములను గూర్చి చదివిన తరువాత తన మనస్సంతా భారతదేశము పైబడింది. ఆ నాటి ప్రభుత్వ పరిస్థితులు విలియం కేరికి ప్రతికూలముగా నుండి నుందున, ఈస్టిండియా కంపెనీ వారు ఓడ ప్రయాణమునకు అనుమతి ఇవ్వనందున డచ్ వారి అనుమతితో 1793 నవంబరు 13వ తేదికి కలకత్తా చేరుకొన్నాడు. 37 పౌనులతో తన సువార్త పరిచర్యను ప్రారంభించాడు. జాన్ రైలెండు మాత్రము విలియం కేరి ఉద్యమాన్ని బహుచులకన చేసి మాటలాడినాడు. నాటింగ్ హాము పట్టణములో తాను ప్రసంగించిన వాక్య భాగాన్ని ఆధారము చేసికొని **(యెష 54: 2)** బయలుదేరాడు.

**2. బహు భాషాకోవిదుడు.**

బాల్యదినాల్లో విలియంకేరిని "వాకింగ్ ఎన్ సై క్లోపేడియా" అని పిలిచేవారు. కీటకాలు మొదలుకొని ప్రతి జంతువు పేరు, వాటి లక్షణములు, పువ్వులు, చెట్లు, మొదలగు వృక్షజాతుల పేర్లన్ని వాటి ప్రభావములు పరిశీలించి చెప్పేవాడు. కలకత్తా చేరిన వెంటనే ఈస్టిండియా కంపెనీ వారు తన మిషనరీ పనికి అడ్డుపడి, స్థలము కూడ

ఇవ్వని కారణమున, డచ్ వారి నివాసమైన సిరంపూర్‌లో స్థావరం ఏర్పాటు చేసికొన్నాడు. భారతదేశంలో భాష లెక్కువుగా ఉన్నాయని ప్రతి భాషలో దేవుని వాక్యముంటే, అందరు యేసుక్రీస్తు ప్రభువును రక్షకునిగా అంగీకరించి రక్షణ పొందవచ్చునని భాషలు నేర్చుకోడానికి ప్రయత్నించాడు. పెందలకడనే లేచి ప్రతి గంటకు ఒక భాషను నేర్చుకొనుటకు ప్రయత్నించాడు. ఉదయం అయిదు గంటల నుండి ఆరు గంటల వరకు తన ఉద్యానవనములో దేవునితో యేకాంతముగా మాట్లాడేవాడు. ఇట్లు ఆత్మీయముగా బలపడి 40 భాషలలోనికి బైబిలును తర్జుమా చేసాడు. ఈ భాషాంతరము చేయు సమయమున అతనికి అగచాట్లు తప్పలేదు. కొన్నిమాసాలకే తన భార్య చనిపోయింది. తానే సమాధి చేసాడు, సిరంపూర్‌లో 12సం॥ చేసిన తర్జుమాలు బుగ్గిపాలైపోయినవి. ఒకవైపు వేదన ఉండినప్పటికిని తన తర్జుమాలు ప్రారంభించి, ఈసారి సులువుగా, చక్కని శైలిలో బైబిలు తర్జుమాలు పూర్తిచేసాడు.

1800 సం॥ నాటికి బైబిలునంతయు బెంగాలి భాషలలోనికి పూర్తిగా తర్జుమా చేయబడింది. దేవునికి స్తోత్రము. ఈనాటి వరకు విలియంకేరి చేసిన తర్జుమాలు తన వస్తువులు గోడ గడియారము సిరంపూర్ మ్యూజియంలో ఉన్నవి. ఆనాడు బెంగాలి భాషలో యూనివర్సిటీలో పని చేయదగిన వ్యక్తి విలియంకేరి అని గ్రహించి ప్రభుత్వము ఆయనను బెంగాలి పండితుడిగా నియమించింది. బెంగాలీ భాషలో దినపత్రిక ప్రచురణ ప్రారంభించాడు. అతని నిర్విఘ్న కృషి ఫలితమే బైబిలు అనేక భాషల్లోనికి తర్జుమా చేయబడింది.

### 3. ఆత్మల సంపాదకుడు.

మహా దైవజనునిగా పేరుపొందిన విలియంకేరి, ఆనాటి సాంఘీక దురలవాట్లను చూచి సహించలేక పోయాడు. "సతీసహగమనము" ఘోరపాపమని ప్రబోధించ మొదలుపెట్టాడు. ప్రభుత్వముతో, సంస్కరణకర్తలతో సంప్రదించి, దానికి స్వస్తి చెప్పాడు. స్త్రీ విద్య నేర్చుకొనుట, దేశానికి శ్రేయస్కరమని స్త్రీలకు విద్య నేర్పుట ప్రారంభించాడు. వీటన్నిటికంటే ప్రభువైన యేసుక్రీస్తు రక్షణ సువార్త ద్వారా నూతన సృష్టిని ప్రారంభించవచ్చునని "యేసుక్రీస్తును" ప్రకటించాడు. అతని భక్తి, విశ్వాసము, పట్టుదల, శ్రమ జీవితము, ప్రభుత్వ పలుకుబడి, వారపత్రిక, ప్రచురణ యంత్రము, కాగితపు పరిశ్రమ, వ్యవసాయ రంగ అభివృద్ధి అతని పురోభివృద్ధికి బంగారు బాటలు దిద్దాయి. తన క్రైస్తవ సాక్ష్యము ద్వారా "క్రిష్టపాల్" ఆయన ద్వారా హుగ్లీ నదిలో బాప్తీస్మము పొంది ప్రభువుకు సాక్షియై, దివ్యమైన క్రైస్తవునిగా జీవించాడు. 1800 సం॥ లో తాను చేసిన బెంగాలి భాష బైబిల్ తర్జుమా వెలువడింది. ఆ సంవత్సరము మొదటి క్రైస్తవునిగా "క్రిష్టపాల్" బాప్తీస్మము పొందాడు. అతని ఆనందానికి మేరలే లేవు. దేవునికి స్తుతి చెల్లించాడు. సంఘము అభివృద్ధి చెందింది. 30 ప్రదేశాల్లో మిషన్ సంస్థలు ప్రారంభమయ్యాయి.

### 4. సిరంపూర్ కళాశాల స్థాపకుడు.

రేయింబవళ్ళు కృషి చేసిన విలియంకేరి, ప్రజల దేశ పరిస్థితులను గమనించి భారత దేశస్తులు క్రైస్తవులయితే, భారతీయులకు తమ భాషలో దేవుని వాక్యమందించుచూ యేసుక్రీస్తును ప్రకటించుట శ్రేష్టమని భారతీయుల నిమిత్తము వేదాంత కళాశాలను హుగ్లీనది ఒడ్డున స్థాపించాడు. ఈ కళాశాలలో సామాన్య కళాశాలకోర్సులను ప్రవేశపెట్టాడు. విద్యావంతులైన యువతీ యువకుల ద్వారా దేశ సౌభాగ్యముకు దారి తీస్తుందని నమ్మినాడు. ఈ సిరంపూర్ కళశాలకు భారతదేశములో ఉన్న వేదాంత కళాశాలల అన్నియు అనుబంధసంస్థలుగా ఉన్నాయి. ప్రస్తుతము డాక్టరేటు పట్టము యిచ్చుటకు ఈ సర్వ కళాశాల సర్వహక్కులు కల్గియున్నది. ఈ కళాశాల యొక్క ప్రత్యేక గది **"విలియంకేరి మ్యూజియం"** ప్రత్యేకించబడి ఆయన వాడిన వస్తువులన్నియు భద్రపర్చబడి ఉన్నవి. ఒక్కసారి ఆ గదిలో ప్రవేశిస్తే, విలియం కేరి ప్రభువు సేవకుయెంత కృషి చేసాడో అర్థమవుతుంది. సింగపూర్‌లో **"సిరంపూర్ త్రిత్వం"** అని ముగ్గురిని పిలిచేవారు. **"విలియం కేరి. వార్డ్, మార్షమన్"** బైబిలు తర్జుమాలు, ముద్రణ, విద్యావిధానమును ఈ ముగ్గురు కృషిచేసి, ఆఖండ కీర్తి సంపాదించుకొన్నారు.

చివరి రోజుల్లో తన మరణ శయ్యమీద ఉన్నప్పుడు

డాక్టర్ దఫ్ ఆయనను చివరిగా కలిసికొని ప్రార్థన చేయుచుండగా విలియం కేరి ఈ క్రింది మాటలు చెప్పి కన్నుమూశాడు. **"డాక్టర్ దఫ్, నేను చనిపోయిన తరువాత విలియం కేరిని గూర్చి యే ప్రశంసలు చేయవద్దు. గాని విలియం కేరి నమ్మిన యేసుప్రభువును గూర్చి ప్రకటించు"** అదే జూన్ 8, 1834 తన సమాధి పలకపై ఈ క్రింది మాటలు వ్రాయమన్నాడు.

**"నేను పనికిమాలిన నిస్సహాయుడైన పురుగును నీ దయ గల హస్తాలలో నన్ను చేర్చుకో"**

**విలియం కేరి భార్య పిల్లలు కొందరు సిరంపూర్‌లోనే పాతిపెట్టబడ్డారు. వారి సమాధులన్నీ శిథిలావస్థలో నున్న కారణాన వాటిని ప్రస్తుతము సింగపూర్ కళాశాల ఆవరణములోనికి తరలించి, యొక మంటపము కట్టించి పునఃప్రతిష్ఠ చేసారు.**

**5. విజయవీరుడు.**

విలియం కేరి 40 సం॥ భారతదేశములో ఘనమైన సేవ చేసాడు. తన జీవితకాలములో 750 మంది యేసుక్రీస్తును ప్రభువుగా రక్షకునిగా అంగీకరించారు. తన జీవితములో విజయవీరుడుగా తీర్చబడ్డాడు. ఆయన సాధించిన కార్యాలు ఎన్నో వున్నాయి.

1. బైబిలు అంతటిని 40 భాషల్లో తర్జుమా చేసాడు.
2. బెంగాలి భాషలోనికి బైబిలును ముద్రించాడు.
3. ముద్రణ యంత్రాన్ని, కాగితపు పరిశ్రమను స్వంతంగా తయారుచేసే పద్ధతి తలపెట్టాడు.
4. మొదటి ప్రాథమిక పాఠశాలను స్థాపించాడు.
5. హిందూ స్త్రీలకు బాలికలకు విద్యాసంస్థలు నెలకొల్పాడు.
6. వైద్య పరిచర్య ప్రారంభించాడు.
7. క్రైస్తవ మతగురువుల అభ్యాసము నిమిత్తము వేదాంత కళాశాల స్థాపించాడు.
8. 30 క్రైస్తవ మిషన్ స్టేషన్స్‌ను రూపొందించాడు.
9. వ్యవసాయ రంగము నిమిత్తము నూతన పద్ధతులు రూపొందించాడు.
10. సంస్కృతములోనున్న ఇతిహాసములను ఇంగ్లీషు భాషలోనికి తర్జుమా చేసాడు.
11. రామాయణ, మహాభారతములను ఇంగ్లీషులోనికి తర్జుమా చేసాడు.
12. బైబిలును సంస్కృతములోనికి తర్జుమా చేసాడు.
13. 1800 సం॥లో మొదటి విశ్వాసికి బాప్తీస్మమిచ్చాడు.
14. సతీ సహగమునము రూపుమాపుటకు నాటి సంస్కరణ కర్తలతో కలసి కృషిచేసి, సాధించాడు. (1767 -1827) వరకు 70,000 వితంతువులు అగ్నికి ఆహుతియై బుగ్గిపాలైనారు.
15. దేవాలయ వ్యభిచార వృత్తిని అదుపులోనికి తెచ్చారు.

**విలియం కేరి జీవితములో మరువరాని ఘట్టాలు.**

| | | |
|---|---|---|
| పుట్టుక | ఆగష్టు | 17, 1761 |
| బాప్తీస్మము | అక్టోబరు | 5, 1783 |
| సువార్త సేవకు ప్రయాణము | జూన్ | 13, 1792 |
| కలకత్తాలో చేరుట | నవంబరు | 11, 1793 |

**(సమాప్తం)**



సాక్ష్యము

# రత్నకుమారి.

కరీంనగర్.

తన ప్రియులు నిద్రించుచుండగా ఆయన వారికి చ్చుచ్చున్నాడు. కీర్తన 127:2.

ఇది ఎంతైన నమ్మదగిన సత్యము:- ఉద్యోగములో చేరిన నాకు నా గురించి నేను ఏ నిర్ణయం తీసుకొలేని స్థితి నాది. ఉద్యోగం కరీంనగర్ బార్డర్‌లో, ఇంకా నాకు పెన్షన్ రాలేదు, డిగ్రి రాలేదు. వాటి గురించి తిరిగాలంటే నేను కరీంనగర్‌లో ఉండాలి నాకు కరీంనగర్‌లో ఆ అవకాశం లేదు. ఉద్యోగంలో చేరి 2సం॥ ప్రోబేషనరీ అయ్యిందాక డిప్యూటేషన్ ఇవ్వరు. అయినా వీటి గురించి నాకు ఎలాంటి ఆలోచన లేదు. రోజు స్కూల్‌కి బైబిలు తీసుకొనిపోయి చదువుకుంటూ ఉండే దాన్ని ఒక మేడమ్ నన్ను ఇదేం నవల రోజు చదువుతున్నావు అని అడిగింది. చేతికిచ్చినా ఆది బైబిల్ అని తెలుసుకోలేక పోయింది. ఆ ప్రాంతపు ప్రజల మీద జాలి కలిగింది. వెంటనే నాకు తెలిసిన పాస్టర్‌కి లెటర్ వ్రాశాను మీరు ఈ ప్రాంతానికి వచ్చి సేవ చేయొచ్చు కదా! అని. కాని నా లేటర్‌కు జవాబు రాలేదు.

ఒక రోజు నేను స్కూల్‌లో నా సీట్లో కూర్చోని ఉన్నాను. ఏచ్.యం. నన్ను పిలిచి అమ్మ ఈ ఊర్లో పిల్లావాడితో ఒంటరిగా ఉండటం చాలా కష్టం నువ్వు నీ బాబుని తీసుకొని కరీంనగర్‌లోనే ఉండి పెన్షన్ కొరకు ప్రయత్నం చేసుకుంటు ఉండు. జిల్లాపరిషత్‌లో నీకు డిప్యుటేషన్ ఇవ్వమని కలెక్టర్‌కి లేటర్ వ్రాస్తున్నాను. నీవు రేపు కరీంగర్ కలెక్టర్ ఆఫీస్‌కి వెళ్ళి డైరెక్టుగా కలెక్టర్‌ని కలిసి నీ సంగతంతా చెప్పి ఈ లేటర్ ఇవ్వు అన్నారు. నేను హెడ్‌మాస్టర్ గారు చెప్పినట్లే చేశాను. ఆయన నన్ను ఆర్డర్ తీసుకొని స్కూల్‌కి రమ్మన్నారు. ఆర్డర్ తీసుకొని నేను స్కూల్‌కి వెళ్ళితే రిలీవ్ చేశారు. నేను జడ్.పి. లో డ్యూటీ చేసుకుంటు నెలనెల స్కూల్‌లో జీతం తీసుకునే దాన్ని పెన్షన్ కోసం తిరగాలి నేను పెన్షన్ ఆఫీస్‌కి వెళ్ళితే ప్రొద్దున వెళ్ళితే సాయంత్రం రమ్మంటున్నారు, సాయంత్రం వెళ్ళితే ప్రొద్దున రమ్మంటున్నారు, కాని పెన్షన్ శాంక్షన్ చేసి నా గ్రాడ్యుయేషన్ ఇవ్వటంలేదు. తిరిగి తిరిగి నా కాళ్ళు నొప్పు పుడుతున్నాయి ఇక నేను ఇలాకాదు ఉపవాస ప్రార్ధన చేస్తాను అనుకొని ఉపవాస ప్రార్ధనలోనే ఆఫీసుకి వెళ్ళి నిలబడ్డాను, చాలా ఎడ్చుకున్నాను. ప్రభువా! ఈ లోకములో జీవరాసులకు ఆహారము ఇస్తున్నావు, పోషిస్తున్నావు. నేను వీటికోసం ఇంత కష్టపడాలా అనుకొని మా వాళ్ళనంతా జ్ఞాపకంచేసుకొని, నా ఒంటరి తన్నాని, నా నిస్సాహాయతను జ్ఞాపకంచేసుకొని కన్నీరు కారుస్తు నిల్చున్నాను.

ఎవరో నన్ను పిలుస్తున్నారు అటుఇటు చూశాను ఎవరు కనబడలేదు ఎదురుగా కర్టెన్ ఎగురుతున్నది. లోపల ఒక వ్యక్తి గంభీరంగా ఉన్నాడు. నన్ను పిలిచాడు ఎమ్మా ఎందుకు ఎడుస్తున్నావు? ఎంకావాలి! అన్నారు. అయ్య ! ఇది పరిస్థితి అని అంతా వివరించిచెప్పెను. ఆయన బెల్ నొక్కి ఒక వ్యక్తిని పిలిచాడు. ఆయనతో నువ్వు ఒక గంటలో ఈ అమ్మాయి పని అంతా చేసి నాకు చూపించాలి అన్నారు. నేను అతనితో ఆఫీసులోకి వెళ్ళాను. ఆ వ్యక్తి భయంతో ఆయన నీకు తెలుసా! మీ చుట్టుమా అని అడిగాడు. నాకు ఆయన తెలియదు, అని నేను ఉపవాస ప్రార్ధనలో ఉన్నాను. యేసయ్య నాకు సహాయం చేశాడు అన్నాను. నన్ను ఎగతాళిగా చూశాడు. ఆ ఆఫీసర్ నా బంధువు అనుకుంటున్నాడు. తర్వగా నా పని చేసి ముగించి ఆ ఆఫీసర్ గారి దగ్గరకు తీసుకొచ్చి ఇచ్చారు. ఆయన నాకు ఇచ్చి అమ్మ తీసుకొని పో అన్నారు. ఆ రోజు నుండి నేను పెన్షన్ ఆఫీసుకు వెళ్ళానంటే చాలు అక్కడ ఉన్నవారు నమస్తే మేడమ్ అని నన్ను కూర్చోపెట్టి నా పెన్షన్ తెచ్చి ఇచ్చివారు. ఈ విషయం నాకు చాలా ఇబ్బంది కరంగా ఉండేది.

మన దేవుడు ఎంత నమ్మదగినవాడు! నేను నా పరిస్థితిలో చిక్కుబడియున్నప్పుడు ఆ హెచ్.యం. 10

**తరువాయిభాగం 23 వ పేజిలో**

సాక్ష్యము

# ఆయన చేసిన ఆశ్చర్య కార్యములు

శ్రీమతి చోరగుడి కనికరమ్మ, కోలవెన్ను

1954వ సంవత్సరము నా కాన్పు నిమిత్తము ఉయ్యూరు సి.బి.యం. హాస్పటల్‌కు వెళ్ళినాను హాస్పటల్‌లో డాక్టరమ్మకు జర్వము వస్తుందట, కాన్పు చేయుటకు చేతులు పనిచేసే స్థితిలో లేవని ,లెటర్ ఇచ్చి అంబులెన్స్ యిచ్చి విజయవాడ అమెరికన్ హాస్పటల్‌కి పంపించారు. ప్రసవం జరిగినది. మగపిల్లవాడు, 3వ రోజు చనిపోయాడు. కాన్పు లో ఏమి జరిగిందో యూరిన్ తెలీకుండ లీక్ అవుతుంది. చాల పరీక్షలు చేసినారు. ప్రయోగాలుచేసినారు. 3 మసాలుండాలి అని స్పెషల్ రూం, స్పెషల్ నర్సును ఇచ్చి బాగాచూస్తున్నారు. పాలు, రొట్టె, స్నానాన్నికి వేడి నీళ్ళు ఇస్తున్నారు.

కేథిటర్ వేసి ట్యూబ్‌ద్వార బాటిల్‌లోనికి నడుపుచున్నారు. పెద్ద పరుపు చుట్టి నడుముక్రింద యుంచి తలదిండు లేకుండ తలక్రిందులుగా పండుకోపెట్టినారు. నన్ను చూడటానికి వచ్చిన బంధువులు, పరిచయులు ఏడ్వని వారులేరు. ఒకరైతే అడవిలో చెట్టు మెరుగు అన్నారు. నేనైతే మీరు మీ హాస్పటల్‌లో నన్ను బాధకరమైన వ్యాధికి గురిచేసినారు. నేను మీ యొద్ద ట్రీట్‌మెంట్ చేయించుకోను, ఉయ్యూరు సి.బి.యం. హాస్పటల్‌కే వెళ్తాను అన్నాను. ఈ సంగతి ఉయ్యూరు డాక్టర్స్‌కు తెలియజేశారు. 3 నెలలు తరువాత మా యొద్దకు పంపండి అని తెలియజేశారట, మూడు నెలలు మందులు ఇంజిక్షన్‌లు, పరిచర్య ఎంతో ప్రేమగా చూశారు. ఒకసారి పడకపై కదులుటలో కేథిటర్ జారిపోయింది. (లోపల) సర్జన్‌గారు ఎక్సరే తీసినారు. లోపల క్యాధిటర్ ఉన్నట్లు చూచిన్నారు. నాకు వినిపించకుండ చెప్పుకుంటున్నారు. స్టెచ్చర్ మీద బయటకు తీసికొస్తూంటే సర్జన్‌గారు ప్రక్కనున్న వారితో ఈమె చాప్టర్ క్లోజ్ అంటున్నారు. నేను విన్నాను, చాప్టర్ అంటే నా బ్రతుకు అధ్యాయము, క్లోజ్ అంటే మూసివేయబడును అన్నమాట అని నేను నర్సును అడిగినాను. ఏమి లేదు సిస్టర్ అంది. స్టాపంతా ఒకటేగా అనుకున్నాను. చాప్టర్ క్లోజ్ చేసేది నన్ను సృష్టించిన నా దేవుని పని గదా! నా దేవుని పాదాలే పట్టుకుంటాను ఆ రాత్రి 8గం॥ నుండి ఉదయం 8గం॥ వరకు యేసయ్యను పిలుస్తూనెయున్నాను. నా దీన పరిస్థితి చెప్తునేయున్నాను. ఉదయం10గం॥ మా గ్రామ పాష్టరుగారు రెండు నారింజపండ్లు తెచ్చి నాకిచ్చి ప్రార్ధన చేసి వెళ్తున్నారు. వారితో మా అమ్మ గేటు వరకు వెళ్ళింది. కాస్త ఆలస్యమైంది – ఒక పండు తీసికొని తిన్నాను. ఏమి తినకూడదంటుంది అమ్మ, మధ్యాహ్నం 3 గంటల నుండి తుమ్ములు మొదలైనవి, రెండవ రోజు నర్సు డ్రసింగ్ చేస్తాను రామ్మా అంది. బల్లపై పడుకోమంది.

కేథిటర్ బయటకు తీసి సింకులో వేసి డాక్టర్ దగ్గరకు వెళ్ళి చెప్పింది. అందరు డాక్టరమ్మతో సహా నర్సులు, అందరు ఇటలీవారే వచ్చి నన్ను చేతులపై తలపై ముద్దులు పెట్టారు. ప్రార్ధన చేసికొన్నాను. నారింజపండుతిన్నాను. అని చెప్పాను. జలుబు తగ్గుటకు టాబ్లెట్ ఇచ్చారు. ప్రభువుకు స్తోత్రం! హల్లెలూయ ఎంతో విశ్వాసివి నీవు కదూ అమ్మ అన్నారు. నిన్ను మేము స్వస్థత పర్చలేదు గదా! అమ్మా అని ఇంజక్షన్ ఖరీదు మాత్రమే వేస్తున్నాను అని 40 రూ. బిల్లు మాత్రమే వేసినారు 3 నెలలకు, అక్టోబరు, నవంబరు, డిసెంబరు అమెరికన్ హాస్పటల్‌లో జనవరిలో ఇంట్లో ఉండి ఫిబ్రవరిలో ఉయ్యూరు సి.బి.యం. హాస్పటల్‌కు వెళ్ళినాను ఆపరేష్ చేసినారు. యూరిన్ ఫ్లో అగుట ఆగినది. మూడవ రోజున పడకపైనుండి తుమ్మినాను మళ్ళీ లీకౌతుంది. డాక్టరమ్మ పరీక్షచేస్తాను అన్నారు. ఉదయం 8గం॥ బల్లపై పడుకోబెట్టారు. నేరేడు చెట్టుపైనుండి పడిన కుర్రవాని హాస్పటల్‌కు తీసుకొని వచ్చారు. స్టాఫంతా ఆపరేష్ రూములో ఉన్నారు. నేను ఒక్క దాన్నే ఆ గదిలో బల్లపై పడియుండిన్నాను. డాక్టరమ్మ 1.30గం॥ వచ్చింది. అంతవరకు నా కన్నీరు బల్లపై పడి ప్రార్ధన చేసుకున్నాను. డాక్టరమ్మ వచ్చి చూచి చిన్ని హోల్ మాత్రమే ఉన్నది. అది పేట్‌పడితే పూడిపోతుంది అంది. మూడు రోజులకు సెలవు

ఇస్తానంది. ఈ మూడు రోజుల లోపల హాస్పటల్ ప్రక్కనే పుల్లేరు అనే పెద్ద కాలువ ఉంది. దానిలో పడిపోదాం అనుకున్నాను ఈ స్థితిలో నేను మా ఊరు వెళ్ళవద్దని నిశ్చయించుకున్నాను. మా అమ్మ నైట్ డ్యూటి నర్సుల ప్రార్ధనకు వెళ్ళింది. ఫ్లాస్కో తీసుకొని గేటు దగ్గరకు వెళ్ళాను. నైట్‌వాచర్ సిస్టర్ నేను తెస్తాను పాలు అన్నాడు. ఇంకొక గేట్ దగ్గరకు వెళ్ళాను అతను కూడ టీ కావలమ్మ అన్నాడు – ఫ్లాస్కో తేమ్మా అన్నాడు. ఫేసెంటు బయటకు వెళ్ళకూడదు కదా! నాకు బయటకుపోవు అవకాశం దొరకలేదు. మంచం పై పండుకొని దుఃఖ స్వరముతో గతి నీవెగా స్తుతి ధీకరా తేజా ఆ..ఆ.. అని పాడుకొని రెండుచేతులు జోడించి ప్రార్ధన చేసి కన్నీరు తుడుచుకుంటూ గుమ్మంకేసి చూచాను. ముగ్గురు వ్యక్తిలు నిలిచియుండి గుమ్మము దగ్గరయున్న ఫేషెంట్‌కు ప్రార్ధన చేస్తున్నారు. మా అమ్మ వారిని నా యొద్దకు పిలిచింది. వారిలో ఒకరు సి.బి.యం స్కూలు ఉయ్యూరు హెడ్‌మాష్టరు ఇ. జయపాల్‌గారు, 2వ వారు సి.బి.యం స్కూల్ లెక్కల మాష్టరుగారు, బోర్డింగ్ వార్డెనుగారు వారిద్దరి విద్యార్ధిని, జయపాల్‌గారు నన్ను కొడాలి అని పిలుస్తారు నా పుట్టింటి పేరు. ఆయన కొడాలివారి అల్లుడు, నా మంచం దగ్గరకొచ్చి కొడాలి అని పిలిచి చాల జాలిపడినారు. ఎంత చక్కగా పాడుతుందో అన్నారు. వార్డిన్‌గారు, 3వ వారు నాకు తెలియదు. వారికి మధ్యాహ్నం ఉయ్యూరు సి.బి.యం హాస్పటల్‌లో ప్రవేశంలో ఉండే రౌండు రూంకి వెళ్ళమని ఏలూరులో ప్రభువు చెప్పినారట. వారు నా తల యొద్ద నుండి పాదముల యొద్దకు చేయివేసి తాకుతూ ప్రార్ధించినారు. నాకు భరించలేనంత బరువు దింపినట్లుగా యుంది. సంతోషము వర్ణించలేను, చెప్పలేనంత ఆనందం అన్ని అవయవాల్లో వరదలా ప్రవహించింది. రెండు రోజులనుండి భోంచేయుటలేదు. ఇప్పుడు ఎక్కడ లేనంత ఆకలి అన్నం తింటానమ్మా అని అడిగాను పెట్టింది. తిన్నాను మంచిగా నిద్రపోయాను, రోజు షుగర్‌ప్యాక్టరీలో, ఫోష్టఫీసులో, ఠాణాలో టైం గంటలు వింటు స్తోత్రగీతాలు పాడుతుండే దాన్ని ఈ రాత్రి 8గంటలకే నిద్రపోయాను. తెల్లవారు జామున 3 గంటలకు మెలుకువ వచ్చింది. ఫాన్ పోసుకొనునట్లు తొందరైంది. మా అమ్మను లేపి బెడ్ ఫ్యాన్ పెట్టుమన్నాను. పాస్ పోసుకున్నాను ప్రభువుకు స్తోత్రం!

అలా తెల్లవారు సరికి 3 సార్లు వెళ్ళాను అలాగే యుంచి బెడ్ వేసే నర్సుకు చెప్పిచూపించాను. ఆమె పరుగున వెళ్ళి డాక్టర్సుకు చెప్పింది. రౌండ్సుకు వచ్చినప్పుడు చూచి సంతోషించారు నా కెన్నో ముద్దులిచ్చారు. జరిగిన సంగతి చెప్పినాను. అయ్యో! అంత విశ్వాసివా నీ కేసు 100కి ఒక్కరికి కూడ నయమవ్వడం ఎంతో కష్టం. నీకు చేసిన పరిచర్యకు 50రూ॥ మాత్రమే బిల్లువేస్తున్నాను అన్నారు. బిల్లు చెల్లించి వందనములు చెప్పాను. టాక్సీలు బాడుగకు వెళ్ళనని తెలిసి గుర్రపుబండి ఎక్కి కోలవెన్ను నా స్వగృహానికి చేరిన్నాను. 5 నెలలు తరువాత స్కూల్‌కి వెళ్ళాను. మరణఛాయల యొద్దకువెళ్ళి, తిరిగి బ్రతుకు యొద్దకు తీసుకొనివచ్చిన, నా యొద్దకు స్వస్థత వరమున్న జె. ఇశ్రాయేలు గారికి, ఏలూరు వెళ్ళి పిలుచుకొచ్చిన యేసు నాయనకు కోట్ల వందనములు, స్తుతులు, స్తోత్రములు, హల్లెలూయా! తుఫానులు వచ్చినప్పుడు చెట్ల వేళ్ళు లోతుకు పాతుకుంటయట. శోధనల వలన నాదిన బ్రతుకు, విశ్వాసము, ప్రభునందు లోతుకు పాతుకుంటుందని విశ్వసిస్తున్నాను.

(సమాప్తం)

**21వ పేజి తరువాభాగం**

నిమిషాలు ఎవరైన స్కూల్‌కి రావడం లేటు అయితే సి.యల్. వేసే వ్యక్తి అలాంటిది నా గురించి ఆయనకు దయ పుట్టించాడు. రాజులను పోషణ కర్తలుగా ఉంచేవాడు మన దేవుడు. ఉపవాస ప్రార్ధనలో ఉన్న బలం తెలుసుకున్నాను. నేను నా గురించి ఆలోచనలోకి తీసుకొక ముందే నా గురించి ఆలోచన చేశాడు. తన ప్రియులు నిద్రించుచుండగా ఆయన వారికిచ్చుచ్చున్నాడు. దేవునికి స్తోత్రములు! ఆమేన్!.

(సమాప్తం)

# సువార్తలలోని యేసు కథ

యేసుప్రభువు ఇక్కడ జీవితము ముగింపుగురించి మాట్లాడుతున్నాడు – తరము తర్వాత తరము గతించిపోతుంది. ప్రతి మానవుడు తన ఆఖరిరోజును అత్యంత ఆందోళనకరమైన సన్నివేశములలో ముగిస్తున్నాడు.

కాని ప్రపంచపు ఆఖరిరోజు ఒకటి ఉన్నది – ఆ రోజున నిలచిఉన్న మానవులకు మరణము కంటే అత్యంత వేగమైన ప్రభువు రాకడను చూస్తారా? మనుషుకుమారుడు పెండ్లికుమారుడై తన మహిమతో కనబడే రోజు ఉన్నది.

తన రాకడను గురించ మాట్లాడుతూ .. మీ నడుములు కట్టుకొనియుండుడి, మీ దీపములు వెలుగుచుండనీయుడి, పెండ్లి విందుకు వెళ్ళి ఇంటికి వస్తున్న యజమానికోసం కాచుకొని ఉండే సేవకుల్లా ఉండండి. అలాచేస్తే యజమాని వచ్చి తలుపుతట్టిన వెంటనే అతనికోసం మీరు తలుపు తీయగలరు. యజమాని వచ్చినప్పుడు మెలకువగా ఉన్న సేవకుడు ధన్యుడు.

యజమాని వచ్చి – తానే నడుంబిగించుకొని వాళ్ళకు వడ్డించటానికి సిద్ధపడుతాడు. అతను ఏ అర్ధరాత్రినో తెల్లజామునో వచ్చినప్పుడు అతనికోసం సిద్ధంగా ఉన్న సేవకులు ధన్యులు అన్నాడు.

మరలా – దొంగ ఏ ఘడియలో వస్తాడో ఇంటి యజమానికి తెలిస్తే? అతడు తన ఇంట్లోనికి దొంగల్ని రానివ్వడు మీరు సిద్ధంగా ఉండండి ఎందుకంటే మనుష్యకుమారుడు మీరు అనుకొనని ఘడియలో వస్తాడు. అని పేతురు వైపు చూచాడు. అదే అతను కొరకు చూస్తున్న పేతురు ప్రభువా ! మీరు ఈ ఉపమానం మాకొరకు మాత్రమే చెప్పుతున్నావా? లేక అందరికోసమా? అని అడిగాడు.

అంతటితో ఆయన చాల సేపు మౌనంగా ఉన్నాడు. యోహాను వైపు చూస్తూ – తెలివిగల ఉత్తమ సేవకుడు ఎవరు? ఆ యజమాని తిరిగి వచ్చినప్పుడు – తాను విశ్వసించగలవాడిని – తెలివిగలవాడిని తన ఇతర సేవకులకు తగిన ఆహారం ఇవ్వటానికి వాళ్ళపై అధికారిగా నియమిస్తాడు. ఆ యజమాని తిరిగి వచ్చినప్పుడు – అతను చెప్పిన విధంగా నడుచుకొన్న సేవకుడు ధన్యుడు. ఆ యజమాని అతనిని తన యావదాస్థిమీద అధికారిగా నియమిస్తాడు. అయితే ఆ సేవకుడు తన యజమానుడు త్వరలో తిరిగిరాడు తనలో తను అనుకొని తన క్రిందపనిచేసే సేవకులను ఆడ మగ తేడాలేకుండా – కొట్టి, తిట్టి, త్రాగుతూ ఉన్నాడనుకోండి ఆ సేవకుడు అనుకోని ఎదురుచూడని సమయంలో ఆ యజమానుడు వచ్చి ఆ సేవకుని నరికించి – భక్తిహీనుల గుంపులో చేరుస్తాడు.

తన యజమాని మనసు తెలిసికూడా అతని ఇష్టానుసారంగా పని చెయ్యని సేవకునికి ఎక్కువ దెబ్బలు తగులుతాయి. కాని తెలియక శిక్షార్హమైన పనులు చేసిన వానికి తక్కువ దెబ్బలు తగులుతాయి. అని శిష్యులందరిని చూసి – దేవుడు తాను ఎక్కువగా ఇచ్చినవారి వద్దనుండి ఇచ్చిన దానికన్నా ఎక్కువ ఆశిస్తాడు.

* * *

ఆ గలిలయదేశము యెరూషలేమునకు దూరములో ఉన్నది – పొంతిపిలాతు రోమా గవర్నరుగా ఉన్నాడు. అతను నివశించేది కైసరియలో

యేసుప్రభువుకు 3సం॥ వయస్సులో ఆయన ఐగుప్తులో ఉన్నప్పుడు మహాహేరోదు చనిపోయాడు. ఆయన పెద్ద కుమారుడు యూదయకు రాజు అయ్యాడు – కాని యూదులు అతని దుర్మర్గత భరించలేక రోమాలోని ఒక్కవ్యక్తికి పిర్యాదు చేసారు. అప్పటినుండి యూదయను రోమా ప్రభుత్వముచే నియమించబడిన గవర్నరులు పరిపాలించారు, అలా పరిపాలించిన వారిలో పిలాతు అయిదవవాడు.

ఇతను సైన్యాధికారిగా చక్రవర్తి దగ్గర ఉన్నప్పుడు "పొంతు" అనే పట్టణంలో జరిగిన యుద్ధములో ఇతని ధైర్యసాహసాలను చూసి ఇతని పొంతు అని చేర్చి పొంతుపిలాతుగా పిలిచారు.

(సశేషం)

# ఆయన ప్రణాళికలో...

రామాయపట్టణం వెళ్ళటానికి తెట్టులో బస్ దిగాను. రామాయపట్నం పోయే బస్ ఇప్పుడే వెళ్ళిపోయింది అన్నారు. జీపు ఉంది – నలుగురు ప్రయాణీకులము ఉన్నాము. అయితే ఇంకా ప్రయాణీకులు కావాలి అన్నాడు డ్రైవరు – అయిదు నిమిషాలు ముందు వస్తే ఎంత బాగుండేది అనుకొన్నాను. మనసు స్థిమితంగా లేదు అరుగురు ప్రయాణీకులమయ్యాము – ఇంకా రావాలి అన్నాడు డ్రైవరు – కోపం,అసహనము, టైమ్ వేస్టు మనస్సులో అలజడి. గంట తర్వాత 12 మంది ప్రయాణీకులతో బయలు దేరింది జీపు.

రెండు గంటలు రామాయపట్నం సెమినరిలో గడిపి – తిరుగుప్రయాణమయ్యాను. రోడ్డుకు నడుస్తున్నాను రోడ్డుకు నాకు మధ్యలో మామిడి చెట్లు ఉన్నాయి. సూట్‌కేస్ చేత్తో పట్టుకొని ఎర్రని ఎండలో నడుస్తున్నాను. 10 గజాల దూరంలో ఎర్రని బస్సు తెట్టువైపు వెళ్తున్నది. మరలా బస్ మిస్ అయింది. అబ్బా దేవుడెందుకు ఇలా చేస్తున్నాడు కోపం వచ్చింది. కోపం వస్తే ఏమి చేస్తాను తన కోపమే తన శత్రువు, నిర్మానుషంగా చిట్టడివి మధ్యలో 'మే' నెల ఎండలో అరగంట నిలుచున్నాను. మూడు మైళ్ళు నడిచి వెళ్దామను కొన్నాను అయిదు నిమిషాలు నడిచాను. దూరంగా రోడ్డు ప్రక్కన తాటిచెట్ల నీడలో నులకమంచము మీద ఇద్దరు ఆడవాళ్ళు ఇద్దరు పిల్లలు – రోడ్డు మీద ఎందుకు మంచము వేసికొన్నారు? నేను వారిదగ్గరకు రాగానే వారంతా లేచి నిలుచుని నమస్కారము పాస్టరుగారు అని రెండుచేతులు జోడించారు.

నేను పాస్టరునని మీకెవరు చెప్పారు అన్నాను. మీరు పాస్టరు గారే అన్నారు. కూర్చున్నాను – వాళ్ళు బాతులు కాచేవారు కొన్ని వందలబాతులు అవి దూరంగా ఉన్నాయి. వాళ్ళతో కొంచెం సేపు మాట్లాడినప్పుడు వాళ్ళు ఒకప్పుడు యేసుప్రభువును విశ్వసించినవారు. కాని సహవాసము లేనందున 3 సంవత్సరమున నుండి ప్రార్థన లేదు. ఎక్కడ ప్రార్థనకి వెళ్ళటంలేదని తెలిసింది. 90 నిమిషాలు వారికి వాక్యం చెప్పాను. వారు మళ్ళీ ప్రభువు దారిలోనికి వచ్చారు. ఇది ప్రభువు యొక్క ప్రణాళిక, నేనెంత బుద్ధి లేనివాడినై ప్రభువు మీద విసుక్కొన్నాను.

ఒక సాక్ష్యము వ్రాసికోవటానికి ఫిబ్రవరి 16న పొన్నూరు వెళ్ళాను కాని ఆయన లేరు. రైల్వేస్టేషన్‌కు వచ్చాను. కొచ్చిన్ ఎక్స్‌ప్రెస్ ఎన్నిగంటలకి వస్తుంది? అన్నాను. ఇంకా 10 నిమిషాలలో వస్తుందని స్టేషన్ మాష్టరు చెప్పారు. ఒంగోలు వెల్లే పాసింజరు వచ్చింది. పది నిమిషాలలో కొచ్చిన్ వస్తుంది కదా! అని పాసింజరు ఎక్కలేదు – బెంచి మీద కూర్చున్నాను. కొచ్చిన్ ఒక గంట లేటు వస్తుందని మైక్‌లో చెప్పారు. కోపం విసుకు ఆ పాసింజరు ఎక్కకుండ చేశారు కదా! కొంచెం చీకటి పడుతుండగా ఒక యవనస్తుడు వచ్చి కూర్చున్నాడు. అతను ఒక సైంటిస్టు హైదరాబాదులో రీసెర్చి చేస్తున్నాడు బాపట్ల సైంటిఫ్ట్ రీసెర్చ్ కాన్ఫరెన్సుకు వచ్చానన్నాడు. బండి గంటన్నర లేటుగా వచ్చింది. అ గంటన్నర ఆ యవనస్తుడు యేసును గూర్చిన సువార్త హృదయపూర్వకముగా విని స్వీకరించాడు. అతని పేరు రవిప్రకాశ్, మనము అనుకొన్న విధముగా జరగటంలేదు. మన ప్రణాళికలు నెరవేరటం లేదు. ప్రార్థన చేస్తున్నాము ఫలితము కనిపించటములేదు.

అబ్రాహాము నుండి 'నా' వరకు ఇదే ఆందోళన దేవుడు ఎన్నిసార్లు ఎన్నిమేళ్లు చేసినా ఎన్ని అద్భుతాలు చేసినా? విశ్వాసము స్థిరముగా లేదు. అభివృద్ధి పొందలేదు. ఉపవాస ప్రార్థన చెయ్యాలా? నా కొరకు ఇతరులను ప్రార్థించమని దైవజనులకు ఉత్తరాలు వ్రాయాలా? ప్రార్థనా సమయము పెంచాలా? ఇవి ఏమి సహాయం చెయ్యలేవు. పైగా ప్రభువు నన్ను చూస్తున్నాడు. నన్ను ప్రతినిత్యము చూస్తున్నాడు నా కొరకు ఈ నిమిషం – ఈ క్షణములో కూడ ఆయనకు ఒక ప్రణాళిక ఉందని నేను నమ్మితే ప్రభువును అడిగితే – ఆయన తనను అడిగిన వారెవ్వరిని లేదని పంపలేదు. ప్రభువు యొక్క ప్రణాళికలో మనమున్నాము.

**(సమాప్తం)**

సాక్ష్యము

# ప్రయాణంలో ఓ మజిలి

డిసెంబర్ నెల ప్రారంభములో హైదరాబాదు నుండి శ్రీ కట్టా రాజ్ వినయ కుమారు గారు ఫోను చేసి డిసెంబరు నెల పత్రికలో ప్రచురమైన ఒక వ్యాస కర్తను గురించి నన్ను అడిగారు – తర్వాత వారిని గురించి కొంత తెలుసుకున్నాను. శ్రీ రాజ్ వినయకుమార్ గారు అడిషనల్ కమీషనర్ ఆఫ్ పోలీసుగా రిటైరయ్యారని సాహిత్యాభిలాషి అని – విని వారికి నా రచనలు కొరియర్‌లో పంపించాను.

వినయకుమార్ గారి అక్కగారు నాగేశ్వరి భాస్కర్ గారు కూడ హైదరాబాద్‌లోనే నివశిస్తున్నారు. వారి జీవిత భాగస్వామి శ్రీ మహాసముద్రము భాస్కర్ ఐ.పి.యస్. అడిషనల్ డైరక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌గా హైదరాబాదులో పనిచేస్తున్నారు. నాగేశ్వరిగారు కాలేజి చదివే రోజుల్లో నాటి ప్రముఖ నవలా రచయిత్రుల నవలలన్ని చదివారు.

హైదరాబాదులోని సతీష్‌కుమార్‌గారి కల్వరి టెంపుల్‌లో ప్రార్థనకు వెళ్ళి అక్కడ "కొడవటికంటి" రచనలు కొని చదివారు. తన తమ్ముడైన వినయ్ కుమార్ గారిని కలిసి కొడవటికంటి రచనలను ప్రశంసిస్తున్న సమయములో ఒంగోలు నుండి నేను పంపించిన నవలల "కొరియర్" వచ్చింది. ఇది తప్పక "దైవ ఘటన" అని నమ్మి మరలా నాకు ఫోను చేసి నాతో చాలసేపు మాట్లాడినప్పుడు వినయ్ కుమార్‌గారు కవి, రచయిత, మాత్రమే కాక గుర్రం జాషువా గారి కవిత్వము ఆయనకు కంఠో పాఠము అని తెలుసుకొన్నాను. వారు బాబా సాహేబ్ అంబేద్కర్ గారి అభిమానియే కాక ఆకారంలో కూడ అంబేద్కర్ వలె కనిపిస్తాడు.

ఆ విధముగా శ్రీమతి కట్టా నాగేశ్వరి భాస్కర్, శ్రీ కట్టా రాజ్ వినయ్ కుమార్ గారు అనేక సార్లు ఫోన్‌లో మాట్లాడుకున్నాము. డిసెంబరు 28న వారి స్వ గ్రామాము చీరాలకు నన్ను ఆహ్వానించారు. 28-12-2009న స్థానిక పాష్టరుగారైన రెవ. కొమెర ప్రసన్న కుమార్‌గారు రైల్వేస్టేషన్‌కి వచ్చి నన్ను ఆహ్వానించారు. వీరు చీరాల పట్టణంలో వ్యాపారకర్తగా లోక సంభందిగా ఉండి ప్రభువు కృప వలన రక్షణనాను భవము పొంది 2005 నుండి ప్రభువు సేవలో అద్భుతముగా వాడబడుచున్నారు.

వీరు చీరాల టౌన్ చర్చిలో ప్రతి ఆదివారం సాయంకాలం ఇంగ్లీషు సర్వీస్ నడుపుతు క్రైస్ట్ ఇన్స్టిటూట్ ఆఫ్ ఇవాంజలిజమ్ అండ్ మిషన్ ఇంటర్నేషనల్‌లో రీజినల్ కో- ఆర్డినేటర్‌గాను సేవాభారత్ ఐ.సి.టి ఫేకల్టీ , టేబర్నికల్ స్కూల్ ఆఫ్ ఇవాంజిలికల్ ఫేకల్టీ - బైబిల్ సొసైటీ ఆఫ్ ఇండియా సెక్రటరీ గాను సేవ చేయుచున్నారు.

పాష్టర్ ప్రసన్న కుమార్‌గారు నన్ను నేరుగా క్రైస్తవుల సమాధుల యొద్దకు తీసుకొనివెళ్ళాడు. నాలుగు పెద్ద సమాధులు వినయ్ కుమార్‌గారి పితరులవి. అక్కడ నుండి క్రైస్తవ పాలెంలో చిన్నప్పుడు వినయ్ కుమార్ - నాగేశ్వరి అమ్మగారు నివశించిన చిన్న ఇంటికి ఎదురుగా వీరిచే నిర్మించిబడిన కమ్యూనిటిహాలులో వారి తల్లిగారి సంస్మరణ స్తుతి కూటము ఏర్పాటు చేశారు. పలువురు వ్యక్తులు వీరి తండ్రి కట్టా ఆశీర్వదముగారిని గురించి - ఆయన మునిసిపల్ కంట్రాక్టరుగాను లైసెన్సు తుఫాకి కలిగి సర్వే చెట్టు తన పొలములో పెంచిన ఆస్థిపరుడై తన తల్లిదండ్రుల సంస్మరణ దినాన చాల ధానత్వము కలిగి బీదలను ఆదుకొనేవాడు - కృపమ్మగారు తన పిల్లలందరిని డాక్టర్లుగాను, పోలీస్ ఆఫీసర్లుగాను అయేటట్లు తీర్చారు. ఆ నాడు స్త్రీ విద్యకు ఆధారం లేని రోజుల్లో తన కుమార్తె నాగేశ్వరిని ఉన్నత చదువులు చదివించింది. 52 మంది యస్.యస్.ఎల్. సి. పరీక్షలు వ్రాస్తే ఉత్తీర్ణులైనవారు ఇద్దరే వారిలో నాగేశ్వరి ప్రధమురాలు. అయినప్పటికి ఇంటి వద్ద వ్యవసాయ పనులు పశువుల సంరక్షణ తన పిల్లలు స్వయంగా చేసుకొనేటట్లుగా పని చేయించారు. తన ఇంటికి ఎల్లప్పుడు ఆమె దయదాక్షన్యముల కొరకు అనేకులు నిత్యము వస్తుండేవారు. ఆమె చేసిన సాంఘికసేవా ఆమె పిల్లలందరికి, మనుమలందరికి సంక్రమించింది. అందువలన వీరందరు ఎక్కడ ఉన్నప్పటికి బీదలను ఆర్తులను ఆదుకుంటున్నారు.

అయితే ఈ సంవత్సరం నుండి ఒక నిర్మాణాత్మ కమైన రీతిలో ఈ కార్యక్రమము కొనసాగించాలని

కృపమ్మగారు జీవించిన పల్లెను కృపా నగరుగా పేరు పెట్టి ఆమె పేరు మీద ఒక ట్రస్టును ప్రారంభించాలని అనుకొన్నారు. కృపమ్మ గారు అమాయకురాలైన కష్ట జీవి దేవునియందు భయభక్తులు కలిగియుండేది. ఆశీర్వాదంగారు పెద్ద స్వరంతో దేవుని పాటలు పాడేవారు. ఆంధ్ర క్రైస్తవ కీర్తనలు వాటి రచయితల పేరుతో సహా కంఠత కలిగి యుండేవారు. అందువలన తమ పిల్లలందరు దేవుని యడల భయభక్తులతో పెరిగారు. ఆశీర్వాదంగారికి గవర్నమెంటులో చాలా పలుకబడి ఉండేది. అందువలన అనేకులకు ఇళ్ళ స్థలాలు, పొలాలు ఇప్పించాడు. రెండు గడ్డపారలను మెలివేసేవాడు ఆయన తన డెభ్బైఏడు సంవత్సరముల వయస్సులో 1976లో పరమపదించారు. కృపమ్మగారు తన యనభైయవ ఎట 1994లో డిసెంబర్ 28వ తారీఖున ప్రభు సన్నిధికి చేరింది. ఆమె నీతిమంతుల మరణం వంటి మరణం పొందింది. డిసెంబర్ 28న నేను జాండ్రపేటలో (చీరాల) హాజరయ్యాను. డాక్టర్ కట్టా యోహాన్‌గారు కుమారుడు (విజయ హాస్పటల్ చీరాల), ఎ.సి.పి. కట్టా రాజ్ వినయ్ కుమార్‌గారు చీరాల, కట్టా కిరణ్ (మనుమడు) (ఇంకమ్ ట్యాక్స్ కమీషనర్) మాట్లాడారు. తరువాత శ్రీమతి. నాగేశ్వరి భాస్కర్ (మహాసముద్రం భాస్కర్‌రావు అడిషనల్ డి.జి.పి. గారి భార్య) మాట్లాడుతూ – ఈ చారిటబుల్ ట్రస్టును ప్రముఖ రచయిత డా॥ కొడవటికంటి గారి సన్మాన కార్యక్రమముతో ప్రారంభమవుతుంది అని చెప్పారు. సన్మాన కార్యక్రమము ముగిసిన తరువాత దేవాంగపురి (జాండ్ర పేట) మరి కొందరు బీదలకు వస్త్రాలు గృహోపకరములు పంచిపెట్టారు. కృపానగర్ చారిటబుల్ ట్రాస్టు వారు తీర్మానించిన కార్యక్రమములు వివరించారు.

31 – 1 – 2010 సంవత్సరం లలిత కళా సమితి వారి యభై ఏడవ వార్షికోత్సవ సందర్భంగా ప్రకాశం జిల్లా వేటపాలెంలోని చెన్నకేశవ ఆలయం ప్రక్కన స్థానిక గవర్నమెంటు లైబ్రరి దగ్గర శ్రీ కట్టా రాజ్ వినయ్ కుమారుగారిని వారి సోదరి శ్రీమతి. కట్టా నాగేశ్వరి భాస్కర్‌గారిని సన్మాన సందర్భంగా నన్ను ఆహ్వానించారు. లైబ్రరియన్ శ్రీవల్లి గారు నన్ను సాదరముగా లోనికి ఆహ్వానించారు. సెక్రటరి శ్రీ లోల్లా శ్రీరామమూర్తిగారి ప్రసంగాంతరము సాంస్కృతిక కార్యక్రమము అనంతరము వినయ్ కుమార్‌గారిని వేదికమీదికి ఆహ్వానించారు – కవి, రచయిత నటుడు, ఉన్నత క్రీడాకారుడు. సంగీతజ్ఞుడు, సంస్కృతి సంవర్థకుడు, అంబేద్కర్, మహాత్మాజ్యోతిరావు పూలే ఆశయగామి, మచ్చలేని క్రమశిక్షణగల పోలీసు ఉన్నతాధికారి – ఇవన్నీ ఒకే వ్యక్తిలో కనబడడం చాలా అరుదు. అని – సన్మాన పత్రము అందిస్తు అయ్యా! కట్టా వినయ్ కుమార్‌గారు అందుకోండి మా అభిమానానికి ఆనవాలుగా, చంద్రునికో నూలు పోగులా ఈ సన్మాన పత్రం. అని ప్రసరించారు.

తరువాత శ్రీమతి. నాగేశ్వరి భాస్కర్ గారిని సన్మానిస్తూ – ప్రేమ, అప్యాయత, దయ, దాక్షిణ్యం, కరుణ, రూపంలేని, గుణాలు, ఇవి ఎలా ఉంటాయి. అని ప్రశ్నిస్తే దానికి సమాధానం... శ్రీమతి. నాగేశ్వరి భాస్కర్‌లా ఉంటాయని చెప్పవచ్చు. మానవత్వం పరిమళించిన మంచి మనిషి, శ్రీమతి నాగేశ్వరి భాస్కర్. అందరిని సమానంగా చూసే దైవవిదుషీమణి ఈమె. శ్రీమతి నాగేశ్వరి భాస్కర్‌గారు మహాసముద్రం భాస్కర్ ఐ.పి.యస్. గారితో మీ సహజీవనం, అత్యున్నత గౌరవ సన్మానాలతో, పురస్కారాలతో ఆయన వెనుక సహనశీలిగా భార్యగా నిండు జీవితం ధన్యం. మెట్టినింటికి, పుట్టినింటికి కుమార్తెగా, కోడలిగా, భార్యగా, తల్లిగా మీ జీవితం ఎందరికో మహిళలకు ఆదర్శం. మీరు ప్రేమా మూర్తులు, దయామూర్తులు, సేవామూర్తులు మీ జీవితం ఎందరికో ఆదర్శం. మీరు ఈ ప్రాంతానికి మా ఆడపడుచు కావడం మా అదృష్టం. చంద్రునికో నూలు పోగులా లలిత కళాసమితి అందించే ఈ సన్మానాన్ని సహృదయంతో అందుకోండి...! అన్నారు.

**ప్రసంగములు పత్రికలో ప్రచురణ కొరకు పంపవద్దు**

సాక్ష్యము

# దేవుడు చేసిన ఆశ్చర్యకార్యములు

**కమటం హనోక్. ఇబ్రహీంపట్నం కరీంనగర్.**

నా పేరు గణేష్ మేము పద్మశాలీలం. నా తల్లి పేరు రుక్మాబాయి, తండ్రి గంగారం. మా ఊరు ఇబ్రహీంపట్నం మా వాళ్ళు చాలా విగ్రహారాధన, మంత్రాలను ఆశ్రయించువారు. మాకు యేసుప్రభువు అంటే తెలియదు. నేను చిన్నతనములో ఒకసారి కొంతమంది క్రైస్తవులు పాటలు పాడుకుంటు మా వీధిలో నుండి వెళితే వాళ్ళను చూసి భయపడి ఇంట్లోకి వెళ్ళి దాక్కున్నాను. ఒకసారి మా ఊర్లో స్థంభానికి "యేసు" అనే పేరు చదివి ఈయన ఎవరు? అనుకున్నాను. నేను చిన్నప్పటి నుండి బలహీనంగా అమాయకంగా ఉండేవాడిని, నా తల్లిదండ్రులు కూడా మమ్ములను బయటకు పోనివ్వకుండా పెంచారు. నాకు ముగ్గురు అక్కలు, ఇద్దరు అన్నలు, ఒక అన్న మరణించాడు. ఒక్క అన్న ఉన్నాడు, నేను చిన్నప్పటి నుండి అమాయకంగా ఉండుట వలన నన్ను ఇంట్లో లెక్క చేసేవాళ్ళు కాదు. మా నాన్న నన్ను ప్రేమించేవాడు, నాకు చల్లగాలి కాని, చల్లని నీళ్ళుకాని పడేవి కాదు. ఒక్కసారి చెరువుకి వెళ్ళి ఒడ్డున స్నానం చేస్తే ఒళ్ళంతా దద్దులు పొంగి కళ్ళు తిరిగి పడిపోయాను. వయస్సు పెరిగే కొద్ది ఒక విధమైన భయం నాలో ఉండేది. రాత్రుళ్ళు నిద్రపోయేవాడిని కాదు అస్సలు నిద్రపట్టేది కాదు. నిద్ర టాబ్లెట్ వేసుకుంటే ఒక గంట నిద్రపట్టి మళ్ళి మెలకువ వచ్చేది. ఎవ్వరితో మాట్లాడాలి అనిపించేది కాదు. ఆత్మహత్య చేసుకోవాలనిపించేది. ఈ పరిస్థితులలో అనేక గుళ్ళు, హాస్పెటల్‌కి తిరిగాను. మా అమ్మ వాళ్ళు మంత్రగాళ్ళ దగ్గరకు అక్కడికి, ఇక్కడికి తిప్పేవాళ్ళు ఎక్కడా! ఏ ప్రయోజనం లేదు. మా అమ్మ వాళ్ళు పట్టించ్చుకోవడం మానేశారు. ఒక రోజు నా స్నేహితుడు నాకు ఒక యేసుక్రీస్తు పత్రిక ఇచ్చాడు. ఇది చదువుకో, యేసుప్రభువు గొప్పదేవుడు అని చెప్పాడు. నన్ను చర్చికి తీసుకోని వెళ్ళాడు. నేను డిగ్రి ప్రైవేటుగా రాస్తు ప్రైవేటు స్కూల్‌లో 600 కి పని చేస్తున్నాను. రోజు చర్చికి రాత్రి పూట వెళ్ళి కొన్ని పాటలు టేపులో వినేవాడిని మా వాళ్ళకి యేసుప్రభువు అంటే నచ్చదు. కావున నేను రహస్యంగా వేళ్ళెవాడిని.

ఆ సంగతి తెలిసి మా నాన్న నా స్నేహితుని ఇంటి మీదకు తగాదాకు వెళ్ళాడు. నన్ను కోపగించాడు, కాని అప్పటికే నాకు కొంత విశ్వాసము కలిగింది. ఎప్పుడైతే యేసయ్య చేరువైనానో నాకు రాత్రులందు నిద్రపట్టింది. ఏ మందు పనిచేయలేదు కాని, నా ప్రభువు చేరువలో నాకు స్వస్థత వచ్చింది. చనిపోవాలనే ఆశ కూడ దూరమైంది కాబట్టి నా ఇంటి వారినయినా విడవాలి కాని నా యేసుని విడువనని నిర్ణయించుకున్నాను. మా నాన్న నన్ను ఇంట్లో నుండి వెళ్ళు ఆ మతము మనకు పనికిరాదు అన్నాడు. నేను చనిపోతే మీరు ఎడ్చి మర్చిపోతారు కాని, నా యేసు నన్ను స్వస్థ పరిచాడు ఆయన్ని విడువను అన్నాను. అప్పటి నుండి మా ఇంట్లో వాళ్ళకు శత్రువుని అయ్యాను. నాకు ఆరోగ్యం బాగలేకపోయిన ఎప్పుడైన జ్వరం వచ్చిన మతపోడా! నీ యేసు నూనె రాసుకో నీకు హాస్పెటల్ ఎందుకు అనేవారు. ఉద్యోగంకోసం ప్రయత్నంలో ఉన్నాను. టీచర్ ట్రైనింగ్‌కి వెళ్ళాలని బి.ఇ.డి.కి 75000 కావాలి ఎక్కడ దొరకలేదు. మా ఇంట్లో వాళ్ల బొట్టుపెట్టుకొని కొబ్బరి కాయ కొడితే ఇస్తామన్నారు. నేను ఒప్పుకోలేదు అంతకు ముందు నేను బొట్టు లేకుండా ఉండే వాడిని కాదు. యేసయ్యని నమ్ముకున్న తర్వాత ముందు బొట్టు మానేశాను. మా వాళ్ళు సత్యానారాయణ వ్రతం చేసుకునేవాళ్ళు, ఇంట్లో పూజలు చేసినపుడు నేను ఇంట్లో అన్నం తినేవాన్ని కాదు. పాష్టరు గారి ఇంటికి వెళ్ళి అన్నం తినేవాణ్ని అలా నేను మా ఇంటి పూజలకు అచార అలవాట్లకు దూరంగా ఉండే వాణ్ని. వాళ్ళు నన్ను పెండ్లి చేసుకోమని బలవంతం చేసేవాళ్ళు నేను అన్యురాలను చేసుకోకూడదు దేవుని బిడ్డనే చేసుకుంటాను. అని నిశ్చయం. దేవుని బిడ్డ దొరకకపోతే పెళ్ళి చేసుకోకుండా దేవుని సేవ చేయ్యాలి అనే నిశ్చయత నాలో ఉండేది.


2000సం॥ నేను మా ఊరు హైస్కూల్‌లో సోషల్ చెప్పడానికి వాలంటర్‌గా కుదిరాను. రోజు నేను స్కూల్‌కి వెళ్ళి సాయంత్రం చర్చికి వెళ్ళడం నా అలవాటు నేను స్నేహితులకు నాకులపు వాళ్ళకు దూరంగా ఉండేవాడిని

ఎందుకంటే వాళ్ళు నన్ను మతంలోకి దిగేవంటగా! అని ఎగతాళి చేసేవాళ్ళు. ఇక నా పెళ్ళి అది దేవుని చేతిలో పెట్టాను. మా స్కూల్‌లో రికార్డు అసిస్టెంటుగా ఒక దేవుని సేవకురాలు వచ్చింది. ఆమె మా గ్రామాల్లో స్త్రీల కూడికి సండెస్కూల్ చెప్పేది. నాకు ఎప్పైన దేవుని గూర్చి తెలుకోవాలటే ఆమెను అడిగేవాడిని ఆమె అంటే నాకు గౌరవం ఆమె విధవరాలు ఒక కుమారుడు ఉన్నాడు.

ఆమెతో మాట్లాడినందుకు (మా ఊరు పల్లెటూరు) ఒక విధంగా అనుకునేవాళ్ళు నాకు మంచి స్నేహితురాలుగా ఉండేది. నా వలన ఆమెకు చెడ్డ పేరు రావద్దు అని నేను హైదరాబాదుకి వెళ్ళి అక్కడ ఉదోగ్యం వెతుక్కొని అక్కడ ఉన్నాను. అయినా నేను ప్రభువులోనే ఉండే వాడిని అక్కడికి వెళ్ళిన తరువాత దగ్గరలో చర్చి ఉంటే బాప్తీస్మము తీసుకున్నాను. రోజు దేవుడు నన్ను (నీవు ఆమెతో సమాధానపడు) అన్నట్లు నాకు అనిపించేది. నేను ఆమెతో ఎలాంటి సంబంధం లేకుండా ఉన్నాను. నా ఆత్మలో నేను ఆమెకు తోడుగా ఉండాలి. ఆమెను వివాహాం చేసుకోవడం దేవుని చిత్తమా? కాదా? అని 20 రోజులు ఉపవాస ప్రార్ధనలో గడిపాను. ప్రభువా! నీ చిత్తంలో మా వివాహం ఉంటే పెద్దల సమక్షంలో చర్చిలో జరగాలి అని ప్రార్ధన చేశాను. దేవుడు అలానే వాళ్ళ నాన్నగారి సమక్షంలో పాస్టర్ల మధ్య చర్చిలో 2004 సం॥ అక్టోబరు 2న నా వివాహం దేవుని సేవకురాలితో జరిగింది. నేను కోరకున్నది దేవుని సహవాసం! ఆయన చిత్తం నా జీవితంలో జరగాలి ఇదే నా కోరిక నేను నా మానసిక రోగంలో ఆత్మహత్య చేసుకోకుండా నన్ను రక్షించిన నా ప్రభువుకి నేను ఎంత సేవ చేసినా తక్కువే.

నేను నా భార్య కలిసి ఇప్పుడు దేవుని సేవ మా ఊరిలోనే భారంతో చేస్తున్నాము, అనేక గ్రామాల్లో పత్రికలు పంచాము, అనేక గ్రామాల్లో వి.బి.యస్.లు నడిపిస్తున్నాం చిన్న బిడ్డల మధ్య పరిచర్యకు దేవుడు మమ్ములను ఏర్పాటు చేసుకున్నాడు కనుక ఆ పరిచర్యలో కొనసాగుచున్నాము. రోజు రాత్రులలో స్త్రీలు ప్రార్ధనకు వచ్చుచున్నందున నా భార్య ద్వారా స్త్రీల పరిచర్యను కూడ ప్రభువు జరిగిస్తున్నాడు. ఆదివారం ఆరాధన (సండేస్కూల్) జరిగిస్తున్నాడు. ప్రభువు సేవ ఇంకా అనేక గ్రామాలలో సేవ చేయ్యాలనే ఆశ ఉన్నది. దిక్కులేని అనాధలను మా డబ్బుతోనే పోషించి ప్రభువులో పెంచాలనే మా ఆశ మా గురించి ప్రార్ధించగలరు. ఆటంకాల మధ్య వ్యతిరేకతల మధ్య సేవ చేస్తున్నాము. మా కోసం ప్రార్ధించగలరు మీ సహోదరుడు!

హానోకు.



# ఎస్.యం.ఎస్. (వాయిస్/టెక్ట్స్) పరిచర్య



**ఎవరైనా ప్రతిరోజు దేవుని వాక్యము (టెక్ట్స్) ఉచితంగా పొందగోరినచో లేదా మీ ప్రియులకు పంప గోరినచో 99 0 88 22 365 ( days ) నెంబరును సంప్రదించగలరు.**

ప్రతిరోజు 'హన్నాకృప' పాఠకులకు, శ్రేయోభి లాషులకు, మిత్రులకు దేవుని వాక్యము SMS చేయుటకు సహకారము అందించుచున్న వారందరికి వందనములు. ఈ పరిచర్య ద్వారా ఎంతోమంది ఆత్మీయ మేలులు పొందుచున్నందుకు దేవునికి స్తోత్రములు చెల్లించుచున్నాము.

# కంధమాల్ బాధితులను సందర్శించిన యూరోపియన్ యూనియన్ ప్రతినిధులు.

ఒరిస్సా :- ఆగష్టు2008లో జరిగిన మతహింసలో బాధితులైన క్రైస్తవులను పరామర్శించుటకు యూరోపియన్ యూనియన్‌కు చెందిన 11 మంది ప్రతినిధులు కంధమాల్ సందర్శించారు.

జి. ఉదయగిరి ప్రాంతంలోని నందగిరిలోని పునరావాస కేంద్రాన్ని సందర్శించిన వీరికి ఘనస్వాగతం లభించింది. ఈ కేంద్రంలోని సుమారు 55 కుటుంబాలవారు తమ దీనగాధలు విన్నవించారు. బిలీవర్స్ చర్చ్ ఆధ్వర్యంలో వీరికి శాశ్వత గృహ నిర్మాణం కొనసాగనుందని తెలిసిన ప్రతినిధులు హర్షించారు.

తమకు స్కూలు, ప్రార్ధనకు చర్చి కావాలని ప్రతినిధుల బృందాన్ని బాధితులు వేడుకున్నారు. "మేము మా విశ్వాసంకోసం శ్రమపడ్డాం" మాకు ప్రార్ధన స్థలం కావాలి అని స్థానిక ప్రజలు, జర్నలిస్టుల ఎదుట సబిత నాయక్ ధైర్యంగా చెప్పారు.

అయితే యూరోపియన్ యూనియన్ బృందం పర్యటనను బి.జె.పి. దీని మతమౌఢ్య సంస్థలు జీర్ణించుకోలేక వారిపై మాటలతో బురదజల్లే ప్రయత్నాలు చేశారు.

# 11 మంది ఆదివాసి క్రైస్తవుల అరెస్ట్

ఫిబ్రవరి 1, కర్ణాటక :- కర్ణాటక రాష్ట్రంలోని తగదుర్ ప్రాంతంలో 11మంది ఆదివాసి క్రైస్తవులను పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాలలోనికి వెళ్ళితే పోలీసులను వెంటబెట్టుకొచ్చిన హైందవ మత తీవ్రవాదులు క్రైస్తవులను వారి ఇండ్లలోనుండి బయటకులాగి పోలీసులముందే హింసించారు. ఆ తరువాత వారి ఇచ్చిన ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు తాము బలవంతంగా హైందవులను క్రైస్తవ్యంలోనికి మారుస్తున్నామని ఒప్పకోనేటట్లు ఆదివాసి క్రైస్తవులను హింసించారు.

ఫిబ్రవరి 2వ తేదిన వీరందరిని మాడికెర జైలుకి తరలించారు. విషయం తెలుసుకున్న క్రైస్తవ నాయకులు వీరి బెయిల్‌కై ప్రయత్నించగా 4 వ తేది బెయిల్ దొరికింది.

ఈ ఆదివాసిలందరు టీతోటలలో పనిచేసుకొనేవారు. వీరిపై ఈవిధమైన తప్పడు కేసులు బనాయించడం తగదని క్రైస్తవ నాయకులు విజ్ఞప్తి చేశారు.

# మండ్యలో చర్చిపై దాడి.

ఫిబ్రవరి 5, కర్ణాటక :- కర్ణాటక రాష్ట్రంలోని మాండ్యజిల్లా, మాలవల్లి తాలూకాలో ఫిబ్రవరి 5, శుక్రవారం తెల్లవారు జామున సెయింట్ మత్తీయ చర్చిపై దాడి జరిగింది.

మైసూరు దగ్గరలోని హిన్నకల్‌లో హోలిఫ్యామిలి చర్చిపై దాడి మరువక ముందే, జస్టిస్ బి.కె. సోమశేకర్ కమీషన్ నివేదిక సమర్పించిన కొద్దిరోజులకే మతోన్మాదులు చర్చిలోకి ప్రవేశించి ప్రసంగ వేదికను పగులగొట్టి, చర్చి పాత్రలు, చీరలు ఎత్తుకెళ్ళారు. శ్రీ జీవన కుమార్ ఐ.జి.పి. సంఘటన స్థలాన్ని పరిశీలించి అన్ని కోణాల్లో దుర్ఘటన దర్యాప్తు చేయనున్నట్లు ప్రకటించారు.

# North East West South వార్తలు

## కర్ణాటకలో క్రైస్తవులపై దాడులు

ఫిబ్రనరి ,కర్ణాటక :- కొంత మంది క్రైస్తవ వ్యతిరేక మత తీవ్రవాదులు ప్రార్ధన కూటంపై దాడిచేసి సువార్తికుడిని గాయపరచినట్లు తెలియవచ్చింది.

కర్ణాటకలోని బరమనగర్ గ్రామంలో ఇండియన్ ఇవాంజిలికల్ మిషన్ చర్చిలో పాస్టర్ హెచ్. రాజు ప్రార్ధన కూడిక జరిపె సమయంలో కొంతమంది దుండుగలు రాష్ట్రియ స్వయం సేవక సభ్యులు లోనికి చొచ్చుకొని వచ్చి జైశ్రీరామ్ అని గందరగోళం సృష్టించారు.

బైబిళ్ళు పుస్తకాలు తగులబెట్టారు. రాజును బయటకు ఈడ్చుకొని వచ్చి రోడుపై ప్రార్ధిస్తున్నట్లు ఫోజు పెట్టమని ఫోటో తీశారు. ఆ ప్రాంతంలోని క్రైస్తవుల ఇళ్ళను చూపమని ఒత్తిడి చేశారు. దుండగులు ఆ ఇళ్ళలోనికి ప్రవేశించి ప్రార్ధనలు మానుకోవాలని లేకపోతే తీవ్రపరిణామాలు ఎదుర్కోవలసి ఉంటుందని హెచ్చరించినట్లు తెలియవచ్చింది. ఆ ప్రాంతంలో, క్రైస్తవులకు “తిలకం” బలవంతంగా పెట్టినట్లు తెలియవచ్చింది. ఈ విషయమై క్రైస్తవ నాయకులు కేసుపెట్టగా అనుమనితులను అదుపులోనికి తీసుకొనినట్లు తెలియవచ్చింది.

## తప్పుడు కేసుతో క్రైస్తవుల అరెస్ట్.

ఫిబ్రవరి 7 :- కర్ణాటక రాష్టంలోని పుత్తూరు తాలూకాలో ఓ క్రైస్తవ దంపతులపై అక్రమంగా కేసుపెట్టి అరెస్ట్ చేసినట్లు తెలియవచ్చింది.

పుత్తూరు తాలూకా, మార్ధాల గ్రామంలో ఫిబ్రవరి 7, సాయంత్రం 4.30 లకు సంఘటన చోటు చేసుకుంది. హరీష్ (35) భార్య లక్ష్మి (28) వారి రెండు నెలల బిడ్డతో కలిసి ఓ స్నేహితుని ఇంటికి వెళ్లి ప్రార్ధన ముగించుకొని వస్తుండగా పోలీసులు నిర్భందించి సుమారు 5 గంటలు విచారణ నిమిత్తం కుటుంబం మొత్తాన్ని స్టేషన్‌కు తరలించారు. హరీష్ పై 18సి. సెక్షన్స్ 149, 295, 295 ఎ. క్రింద కేసులు నమోదు చేసి పుత్తూరు మెజిస్ట్రేట్ ముందు హజరుపరచి ఆ రాత్రే మంగళూరు జైలుకు తరలించారు.

స్థానిక బజరంగ్‌దళ్ నాయకుడిగా చెప్పబడే శేకర్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఈ కేసు నమోదు చేసినట్లు తెలియవచ్చింది.